

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 216 పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం - 07 - జనవరి- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## ఒకవేళ నేను అబద్ధం చెబితే వెంకటేశ్వరస్వామి నన్ను శిక్షిస్తాడు




- కాకినాడ సీ పోర్ట్, సెజ్ వ్యవహారంలో ఈడీ కేసు
- నేడు హైదరాబాదులో విచారణకు
- హాజరైన విజయసాయిరెడ్డి
- విచారణ ముగిసిన అనంతరం ప్రెస్ మీట్

ఢిల్లీ: కాకినాడ సీ పోర్టు, సెజ్ కు సంబంధించి అక్రమంగా షేర్లను బదలాయించుకున్నట్లు వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డిపై కర్నాటి వెంకటేశ్వరరావు (కేవీ రావు)

## రెచ్చిపోయిన మావోయిస్టులు.. భారీ సంఖ్యలో జవాన్లు మృతి




రాయ్‌పూర్, జనవరి 06: ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు మరో సారి రెచ్చిపోయారు. బీజాపూర్ జిల్లాలో భద్రతా దళాలే లక్ష్యం చేసుకుని మందు పాతర పేల్చారు. ఈ ఘటనలో 9 మంది మరణించారు. 8 మంది జవాన్లు కాగా.. ఒకరు వ్యాన్ డ్రైవర్ అని భద్రతా దళాలు తెలిపాయి. ఈ ఘటనలో మరో 8 మంది జవాన్లు గాయపడ్డారు. వారిని రాజధాని రాయ్‌పూర్‌లోని ఆసుపత్రికి హుటాహుటిన తరలించారు. వారిలో పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం.

## శ్రీశైలంలో చిరుతపులి కలకలం..




నంద్యాల జిల్లా: శ్రీశైలం లో అర్ధరాత్రి చిరుతపులి కలకలంరేపింది. పాతాళగంగ లోని పూజారి సత్యనారాయణ ఇంటి ఆవరణలో చిరుత సంచరించింది. చిరుత తిరుగుతున్న దృశ్యాలు సీసీ కెమెరా లో రికార్డు అయ్యాయి. దీంతో భక్తులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. స్థానికులు, భక్తులు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిరుత పులుల సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. కృష్ణా, అనంతరపురం జిల్లాల ప్రజలను చిరుతలు

## బెంగళూరులో హెచ్‌ఎంపీవీ కేసులు...




- ప్రపంచ దేశాలను ఆందోళనకు గురిచేస్తోన్న మరో వైరస్
- బెంగళూరులో ఇద్దరు చిన్నారులకు హెచ్‌ఎంపీవీ వైరస్ పాజిటివ్
- హెచ్‌ఎంపీవీని ఎదుర్కొనేందుకు భారత్ సంసిద్ధంగా ఉందన్న ఐసీఎంఆర్

ఢిల్లీ: కరోనా మహమ్మారి దెబ్బకు హడలిపోయిన ప్రపంచ దేశాలను మరో వైరస్ కలవరపెడుతోంది. దాని పేరు హెచ్‌ఎంపీవీ (హ్యూమన్ మెటాన్యూమా వైరస్).

# స్వర్ణ కుప్పం విజన్-2029 ఆవిష్కరణ.. సీఎం చంద్రబాబు

"అసాధ్యం అన్న వాటిని సుసాధ్యం చేసి నిరూపించిన పార్టీ తెలుగుదేశం.

- కుప్పంలోని ద్రవిడ యూనివర్సిటీ ఆడిటోరియంలో ఏర్పాటు
- అమెరికాలో అమెరికన్ల తలసరి ఆదాయం కంటే భారతీయులు, తెలుగు వారిదే ఎక్కువ"
- వ్యక్తి అయినా సరే పద్ధతి ప్రకారం పని చేయగలిగితే జీవితంలో ఏదైనా సాధించే స్థితికి చేరుతారు.
- 2030 నాటికి ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రపంచంలోనే భారత్ నెంబర్ వన్‌గా




వివరాలు 2లో..


చిత్తూరు: "స్వర్ణ కుప్పం విజన్-2029" డాక్యుమెంటరీని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘనంగా ఆవిష్కరించారు. కుప్పంలోని ద్రవిడ యూనివర్సిటీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్యుమెంటరీని సీఎం చంద్రబాబు విడుదల చేశారు. అంతకుముందు నడిమూరు గ్రామంలో 'సూర్య ఘర్' సోలార్ పైలట్ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు, మంత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్వర్ణ కుప్పం విజన్-2029 ఆవిష్కరణ అనంతరం సీఎం చంద్ర బాబు మాట్లాడుతూ.. "అసాధ్యం అన్న వాటిని సుసాధ్యం చేసి నిరూపించిన పార్టీ తెలుగుదేశం. విజన్-2020 తయారు చేసినప్పుడు చాలా మంది విమర్శించారు. ఒక డైరెక్షన్ లేకుండా జీవితాల్లో ఎవ్వరూ పైకి రాలేరు. ఏ వ్యక్తి అయినా సరే పద్ధతి ప్రకారం పని చేయగలిగితే జీవితంలో ఏదైనా సాధించే స్థితికి చేరుతారు. తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే ప్రజలకు శాపాలుగా మారుతాయి. సరైన నిర్ణయాలు తీసుకుంటే చరిత్ర మారిపోయే పరిస్థితి ఉంటుంది.

## రెరా అధికారులపై మంత్రి నారాయణ ఆగ్రహం




- దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టడంపై మంత్రి ఫైర్ అయ్యారు.
- ఎనిమిది నెలలుగా ఎందుకు దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టారని మంత్రి ఆగ్రహం వ్యక్తం
- "మా సమాచారం అందుకుని 30 మంది క్లయింట్లు, ప్రతినిధులు వచ్చారు.
- 2016 లో రెరా చట్టం అమల్లోకి వస్తే 2017 నుంచి నిబంధనలు అమలు చేస్తున్నామన్నారు.

## నగరవాసులకు గుడ్ న్యూస్.. రెండో అతి పెద్ద ఫ్లైఓవర్ ప్రారంభం...

**జూ పార్క్ ఫ్లైఓవర్ ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు.**

**నగరంలో పీవీ ఎక్స్‌ప్రెస్ ఫ్లైఓవర్ తర్వాత ఇదే రెండో అతి పెద్ద ఫ్లైఓవర్.**



హైదరాబాద్: ఆరాంఘర్-జూ పార్క్ ఫ్లైఓవర్ ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. రూ.799 కోట్ల జీహెచ్‌ఎంసీ నిధులతో ఆరాంఘర్ చౌరస్తా నుంచి జూపార్క్ వరకూ 6 లైన్ల ఫ్లైఓవర్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించింది. 4.08 కిలోమీటర్ల పొడువు, 23 మీటర్ల వెడల్పుతో అధికారులు దీన్ని నిర్మించారు. నగరంలో పీవీ ఎక్స్‌ప్రెస్ ఫ్లైఓవర్ తర్వాత ఇదే రెండో అతి పెద్ద ఫ్లైఓవర్. కాగా, ఇవాళ (సోమవారం) మధ్యాహ్నం సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రులు, అధికారులతో కలిసి దీన్ని ఘనంగా ప్రారంభించారు. ఫ్లై ఓవర్ ప్రారంభం కావడంతో నగరంలో ట్రాఫిక్ కష్టాల నుంచి ప్రజలకు ఉపశమనం లభించనుంది. ఆరాంఘర్ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే బెంగళూరు హైవే నుంచి హైదరాబాద్ నగరంలోకి ట్రాఫిక్ అంతరాయం లేకుండా తేలికగా ప్రవేశించవచ్చు. అలాగే ఎంజీబీఎస్ బహదూర్‌పుర నుంచి ఎయిర్‌పోర్ట్, బెంగళూరు హైవేకు ఈజీగా వెళ్లొచ్చు. తాడ్ బన్ జంక్షన్, దానమ్మ హాట్స్, శాస్త్రీపురం, హాసన్ నగర్, శివరాంపల్లి జంక్షన్ల వద్ద ట్రాఫిక్ చిక్కులు లేకుండా ఫ్లైఓవర్ పైనుంచి నగర వాసులు సులభంగా ప్రయాణించవచ్చు. ఎస్ఆర్డీపీ కింద నిర్మిస్తున్న 42 ప్రాజెక్టుల్లో ఇప్పటివరకూ 36 ఫ్లైఓవర్లు, అండర్ పాసులు అందుబాటులోకి వచ్చాయి. కాగా, 37వ ప్రాజెక్టుగా ఆరాంఘర్-జూ పార్క్ ఫ్లైఓవర్ తాజాగా అందుబాటులోకి వచ్చింది.

## ఆ వార్త విని మనస్సు కలచివేసింది.. పవన్

- కూటమి ప్రభుత్వంలో పాడైపోయిన ఈ రోడ్డును బాగు చేస్తున్నామని
- గత ఏడేళ్లలో ఈ రోడ్డు గురించి పట్టించుకోలేదని మండిపడ్డారు.
- ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందించేలా చూస్తామని హామీ
- జగన్ ప్రభుత్వం ఈ రోడ్డును విస్తరణ, పునర్నిర్మాణం గురించి పట్టించుకోలేదని ఫైర్



అమరావతి: రాజమహేంద్రవరంలో శనివారం జరిగిన గేమ్ చేంజర్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు హాజరై తిరిగి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతిచెందారు. మిగతా..2లో

## కేటీఆర్‌పై కేసు పెడితే రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు



- "పర్యావరణానికి హాని కలగకుండా తెలంగాణ ఆర్టీసీని అప్డేట్ చేస్తున్నాం.
- హైదరాబాద్‌కు ఏ టెక్నాలజీ వచ్చినా వెంటనే దాన్ని వరంగల్‌కూ తెస్తాం.
- రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లు కట్టిస్తాం.
- సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ చేస్తాం.
- ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని పంపించాం.

వరంగల్: ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని రెవెన్యూ, సమాచార, మిగతా..2లో

## మూడు నెలల్లో మేము ఇవ్వబోయే ఉద్యోగాలు ఇవే..

- పదివేల మందికి ఉపాధి కల్పించబోతున్నామని
- హైదరాబాద్‌లో బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌కు రూ.25 కోట్లు,
- ఏపీ చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని... ప్రతీనెల రూ. 4 వేల కోట్లతో ప్రభుత్వం



పశ్చిమగోదావరి జిల్లా: రాబోయే మూడు నెలల్లో టీసీఎస్ ఇన్నోవేషన్ హబ్‌ను ఏపీలో తీసుకురాబోతున్నామని మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. పదివేల మందికి ఉపాధి కల్పించబోతున్నామని చెప్పారు. ప్రపంచానికి టాటా బ్రాండ్‌ను పరిచయం చేసిన వ్యక్తి రతన్ టాటా అన్నారు. విలువలతో కూడిన పారిశ్రామిక వేత్త రతన్ టాటా అని తెలిపారు. దేశీయ ఉత్పత్తులు, బ్రాండ్ దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకున్న వ్యక్తి రతన్ టాటా అని ప్రశంసించారు. హైదరాబాద్‌లో బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌కు రూ. 25 కోట్లు, హుద్ హుద్ తుపాను సమయంలో మూడు కోట్లు విరాళం ఇచ్చిన వ్యక్తి రతన్ టాటా అని గుర్తుచేశారు. భీమవరంలో మంత్రి నారా లోకేష్ పర్యటించారు. పెదఅయినంలో రతన్‌టాటా కాంస్య విగ్రహం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడారు. ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు ఫైర్ బ్యాండ్ అని మంత్రి నారా లోకేష్ ప్రశంసల వర్షం కురిపించారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఉండి నియోజకవర్గ అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. మిగతా..2లో

## చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎప్పుడూ రైతుల మేలు కోసమే ఆలోచిస్తారు




2లో


- గత ప్రభుత్వం రైతులను విస్మరించిందన్న నాదెండ్ల
- రైతులకు సరిగా ధాన్యం డబ్బులు ఇవ్వలేదని విమర్శలు
- కూటమి ప్రభుత్వం రైతు కుటుంబాల్లో సంక్రాంతి తీసుకొచ్చిందని వెల్లడి

గత ప్రభుత్వం రైతులను విస్మరించింది అంటూ రాష్ట్ర పౌరసరఫరాలు, ఆహార శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సోషల్ మీడియాలో స్పందించారు. వైసీపీ వాళ్లు రైతులకి ధాన్యం డబ్బులు కూడా సక్రమంగా ఇవ్వలేదనే వాస్తవాన్ని గణాంకాలే చెబుతున్నాయని

## న్యాయవాదుల సమక్షంలో విచారించాలని కేటీఆర్ డిమాండ్




వివరాలు 2లో..


హైదరాబాద్ : పార్ములా ఈ-కార్ రేసులో హైదరాబాద్‌లోని ఏసీబీ ప్రధాన కార్యాలయానికి విచారణకు హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... తనను న్యాయవాదుల సమక్షంలో విచారించాలని తాను ఏసీబీని కోరుతున్నానన్నారు. పట్నం నరేందర్ రెడ్డి ఇవ్వని స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు పోలీసులు సృష్టించారని, తనకు న్యాయవాదిని అనుమతించకపోవడంతో తన పట్ల కూడా అలాగే వ్యవహరిస్తారనే అనుమానం ఉందన్నారు. తాను ఏసీబీ కార్యాలయానికి రాగానే తన ఇంటి మీద దాడులు జరపాలని నిర్ణయించారని ఆరోపించారు. తన ఇంట్లో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన రెండు చిట్టీలు పెట్టి... కావాలని ఇరికించే ప్రయత్నాలు చేస్తారని అనుమానం వ్యక్తం చేశారు. నా హక్కుల కోసం నేను కొట్లాడతానన్నారు. న్యాయవాదుల సమక్షంలో తనను విచారించాలని కోరడంలో తప్పేముందని నిలదీశారు. రేవంత్ రెడ్డి పాలనలోని తప్పులను తాను ప్రజాక్షేత్రంలో నిలదీస్తామన్నారు.

- తాను బయటకు రాగానే ఇంటిపై ఏసీబీ దాడులు జరపాలని నిర్ణయించారని ఆరోపణ
- ప్రజాక్షేత్రంలో రేవంత్ పాలనలోని తప్పులు ఎండగడతామన్న కేటీఆర్

### ఏసీబీ కార్యాలయానికి కేటీఆర్

ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కేటీఆర్ తన న్యాయవాదులతో కలిసి ఏసీబీ విచారణకు హాజరయ్యేందుకు వెళ్లారు. అయితే న్యాయవాదులతో కలిసి రావడంపై పోలీసులు అభ్యంతరం తెలిపారు.

# శ్రీశైలంలో చిరుతపులి కలకలం..

మొదటి పేజి తరువాయి

కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. గన్నవరం మండలం మెట్లపల్లి శివారులో ఆదివారం ఉదయం పులి సంచారం తీవ్ర కలకలం సృష్టించింది. మెట్లపల్లి సమీపంలోని ఆయిల్ పామ్ తోట వద్ద చిరుత సంచరించినట్లు ఆర్టీసీ బస్ కండక్టర్ రవికిరణ్ తెలిపారు. ఇవాళ తెల్లవారుజామున 3 గంటలకు స్థానికంగా ఉన్న కొండగట్టుపైకి వెళ్తుండగా.. అదే సమయంలో పులి తన పిల్లలతో రోడ్డు దాటుతుండడాన్ని కండక్టర్ గుర్తించాడు. చిరుత కనిపించడంతో ఒక్కసారిగా ఆందోళనకు గురైన రవికిరణ్ విషయాన్ని వెంటనే ఆగిరిపల్లి పోలీసులకు తెలిపాడు. దీంతో పోలీసులు, అటవీశాఖ అధికారులు రంగంలోకి దిగారు. కండక్టర్ నుంచి పూర్తి వివరాలు సేకరించి చిరుతను పట్టుకునేందుకు ప్రయత్నాలు మ్మొదలుపెట్టారు. మరోవైపు పెద్దపులి సంచరిస్తుందన్న వార్త మెట్లపల్లి, చుట్టుపక్కల గ్రామాల ప్రజలను హడలెత్తిస్తోంది. పొలం పనులు, పక్క గ్రామాలకు వెళ్లాలన్నా సరే వణికిపోతున్నారు. ఎటువైపు నుంచి వచ్చి మీద పడుతుందోనని తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అటవీశాఖ అధికారులు త్వరగా దాన్ని పట్టుకోవాలని కోరుతున్నారు. మరోవైపు అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో చిరుతపులి సంచారం కలకలం సృష్టిస్తోంది. రాజన్న అనే రైతు పొలంలోని రెండు ఆవు దూడలపై పులి దాడి చేసి చంపేసింది. చిరుత సంచారం వార్త తెలుసుకున్న స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. అయితే విషయాన్ని అటవీశాఖ అధికారులకు సమాచారం అందించినా వారు పట్టించుకోలేదంటూ గ్రామస్థులు ఆందోళనకు దిగారు. చిరుతల సంచారంపై ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారుల నుంచి స్పందన లేదని స్థానికులు వాపోతున్నారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పొలం పనులకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిరుత దాడి చేయకముందే దాన్ని పట్టుకుని తమ ప్రాణాలు రక్షించాలంటూ అటవీశాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# స్వర్ణ కుప్పం విజన్-2029 ఆవిష్కరణ.. సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

మన తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు దేశ ప్రధాని అయిన తర్వాత అనేక ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టారు. ఈ సంస్కరణల వల్ల ఆయన దేశం దశదిశ మార్చారన్న విషయం మనందరం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. మన్మోహన్ సింగ్ కూడా మంచి ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి మరవలేని వ్యక్తిగా నిలిచారు. ద్రవిడ యూనివర్సిటీ రావడానికి కారణం నందమూరి తారక రామారావు. బాగా కష్టపడితే 2030 నాటికి ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రపంచంలోనే భారత్ నెంబర్ వన్‌గా నిలుస్తుంది. అమెరికాలో అమెరికన్ల తలసరి ఆదాయం కంటే భారతీయులు, తెలుగు వారిదే ఎక్కువ" అని చెప్పారు.

# బెంగళూరులో హెచ్‌ఎంపీవీ కేసులు...

మొదటి పేజి తరువాయి

చైనాలో ఈ వైరస్ తీవ్రస్థాయిలో ప్రబలుతోందంటూ ఇటీవల కథనాలు వచ్చాయి. తాజాగా, భారత్ లోనూ హెచ్‌ఎంపీవీ వైరస్ కలకలం రేగింది. బెంగళూరులో ఇద్దరు చిన్నారులకు హెచ్‌ఎంపీవీ వైరస్ సోకినట్టు తేలింది. ఈ నేపథ్యంలో భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) ఆసక్తికరంగా స్పందించింది. ప్రపంచ దేశాల్లోనే కాకుండా, భారత్ లోనూ ఈ వైరస్ వ్యాప్తిలో ఉందని వెల్లడించింది. అయితే, ఇటువంటి శ్వాస సంబంధిత అనారోగ్యాలను ఎదుర్కొనేందుకు భారత్ అన్ని విధాలా సంసిద్ధంగా ఉందని ఐసీఎంఆర్ స్పష్టం చేసింది. హెచ్‌ఎంపీవీ సోకిన వారిలో ప్రధానంగా శ్వాస సంబంధిత సమస్యలు వస్తున్నట్టు ఇతర దేశాల్లో నమోదైన కేసుల ద్వారా అర్థమవుతోందని పేర్కొంది. తమ వద్ద అందుబాటులో ఉన్న డేటా మేరకు భయాందోళనలు కలిగించే స్థాయిలో పరిస్థితులేమీ లేవని ఐసీఎంఆర్ వెల్లడించింది. హెచ్‌ఎంపీవీ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అన్ని వైపుల నుంచి పరిస్థితులను నిశితంగా గమనిస్తోందని తెలిపింది. తాము కూడా ఏడాది పొడవునా హెచ్‌ఎంపీవీ వైరస్ వ్యాప్తిపై ఓ కన్నేసి ఉంచుతామని పేర్కొంది.

## చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎప్పుడూ

# రైతుల మేలు కోసమే ఆలోచిస్తారు

మొదటి పేజి తరువాయి

కానీ కూటమి ప్రభుత్వం రైతుల కుటుంబాల్లో సంక్రాంతి తీసుకువచ్చిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎప్పుడూ రైతుల మేలు కోసమే ఆలోచిస్తారని నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. "జనవరి 5వ తేదీ నాటికి ఖరీఫ్ సీజన్లో 4,15,066 మంది రైతుల నుంచి 27,00,00 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేశాము. బాధ్యతలు విస్మరించిన గత ప్రభుత్వం నాటి ఖరీఫ్ లో 2,12,431 మంది నుంచే ధాన్యం తీసుకొంది. మా ప్రభుత్వం ధాన్యం సేకరణ చేయడమే కాదు 24 గంటల లోపు రైతుల ఖాతాలకు సొమ్ము జమ చేస్తోంది. రూ.6,083.69 కోట్లు చెల్లింపులు చేశాం" అని నాదెండ్ల

## ఒకవేళ నేను అబద్ధం చెబితే

# వెంకటేశ్వరస్వామి నన్ను శిక్షిస్తాడు

మొదటి పేజి తరువాయి

అనే వ్యక్తి ఫిర్యాదుతో సీఐడీ కేసు నమోదు చేయడం తెలిసిందే. సీఐడీ కేసు ఆధారంగా ఈడీ కూడా కేసు నమోదు చేసింది. ఈ నేపథ్యంలో నేడు విజయసాయిరెడ్డి హైదరాబాదులో ఈడీ విచారణకు హాజరయ్యారు. విచారణ ముగిసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. తనను ఆరు గంటల పాటు ప్రశ్నించారని, 25 ప్రశ్నలు అడిగారని వెల్లడించారు. కేవీ రావు చేసిన ఆరోపణలపై ప్రశ్నించారని వివరించారు. "ఓ ప్రజాప్రతినిధిగా నా వద్దకు ఎంతోమంది వస్తుంటారు. కొందరు అధికారులకు ఫోన్ చేసి పనులు అయ్యేలా చూడమని కోరుతుంటారు, మరికొందరు వ్యాపారవేత్తలకు ఫోన్ చేసి ఉద్యోగాలు ఇచ్చేలా చూడమని అడుగుతుంటారు. ఈ విధంగా ప్రతి రోజు నన్ను కోకొల్లలుగా కలుస్తుంటారు. ఈ క్రమంలో ఆయా వర్గాలకు నేను ఫోన్లు చేయడం జరుగుతుంది. ఇక నా మీద ఉన్న ఆరోపణలు చూస్తే... కాకినాడ సీ పోర్ట్ విషయంలో కేవీ రావుకు నేను ఎలాంటి ఫోను చేయలేదు, విక్రాంత్ రెడ్డిని పంపిస్తానని చెప్పలేదు. ఇదే విషయాన్ని విచారణలో స్పష్టంగా చెప్పాను. కేవీ రావు ఇచ్చిన ఫిర్యాదులో ఏవైనా వాస్తవాలు ఉన్నట్టయితే... అతడి పేరు కె.వెంకటేశ్వరరావు కాబట్టి... అతడి పేరులో తిరుమల వెంకటేశ్వరస్వామి ఉన్నాడు కాబట్టి... ఆ కేవీ రావు తిరుమలకు వస్తే, నేను కూడా తిరుమలకు వెళతాను... తన ఫిర్యాదులో అ అంశాలు కరెక్టేనని ఆ దేవదేవుడైన వెంకటేశ్వరస్వామి సమక్షంలో చెప్పమనండి. ఆ ఫిర్యాదులోని అంశాలు వాస్తవమే అయితే... దేవుడు నాకు శిక్ష విధిస్తాడు, నా ఆరోగ్యం దెబ్బతింటుంది. ఆ ఫిర్యాదులోని అంశాలు అవాస్తవాలే అయితే... కేవీ రావు అనే వ్యక్తిని దేవుడు శిక్షిస్తాడు. కేవీ రావు చెబుతున్నట్టుగా... 2020 మే నెలలో నేను కేవీ రావుకు ఫోన్ చేసి ఉన్నట్టయితే కాల్ డేటా రికార్డ్స్ తెప్పించండి. అది వెరిఫై చేసి... నేను ఫోన్ చేసినట్టు నిర్ధారిస్తే... నేను తప్పు చేశానని ఒప్పుకుంటాను. నాకు తెలిసి కేవీ రావుకు నేను ఎప్పుడూ ఫోన్ చేయలేదు... ఈ విషయాన్ని నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. కేవీ రావు చెబుతున్నదే నిజమైతే... కేవీ రావును రమ్మనండి... నేను అతడ్ని క్రాస్ ఎగ్జామిన్ చేస్తాను, అతడు నన్ను క్రాస్ ఎగ్జామిన్ చేస్తాడు... అప్పుడు వాస్తవాలేంటనేది బయటపడతాయి అని ఈడీని కోరాను" అని విజయసాయిరెడ్డి వివరించారు.

# విడాకులు ఉండవు.. పొత్తుపై తేల్చేసిన లోకేష్



భీమవరం, జనవరి 06: కూటమిలో మిస్ ఫైర్, క్రాస్ ఫైర్, విడాకులు వంటివి ఉండవని ఆంధ్రప్రదేశ్ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. అయితే కూటమిని విడదీసే పనిలో సైకో వైఎస్ జగన్ ఉన్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో బూత్ లెవెల్ నుంచి జాతీయ స్థాయి వరకూ మనమందరం అప్రమత్తంగా ఉండాలన్నారు. సోమవారం పశ్చిమ గోదావరి జిల్లాలో మంత్రి నారా లోకేష్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఇటీవల తండ్రిని కోల్పోయిన కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మను ఆయన నివాసంలో నారా లోకేష్ పరామర్శించారు. అనంతరం కూటమిలోని పార్టీ శ్రేణులతో మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ప్రతీ నెల నాలుగు వేల కోట్ల రూపాయిల లోటుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నడుస్తోందన్నారు. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా తమ ప్రభుత్వం పాలన సాగిస్తుందని చెప్పారు. గత సైకో పాలనలో రాష్ట్రం పూర్తిగా వెనుకబడిందని విమర్శించారు. వంద సంవత్సరాల వెనక్కి పోయిందని ఆయన సోదాహరణగా వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ.. దేశాభివృద్ధి కోసం పాటుపడుతోన్నారని పేర్కొన్నారు. మీ సమస్యలు ఏమైనా ఉంటే తనకు చెప్పాలని ఆయన కూటమిలోని పార్టీ శ్రేణులకు సూచించారు. అలాగే మీరు తనతో సమన్వయం చేసుకోండి.. లేకుంటే.. మీతో తానే సమన్వయం చేసుకుంటానని వారికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అంతేకానీ విడాకులు లాంటివి మాత్రం ఉండవని కుండ బద్దలు కొట్టారు. గత ఎన్నికల్లో 94 శాతం సీట్లు ఎన్డీయే కూటమి సాధించిందని చెప్పారు. గత ఐదు సంవత్సరాలు రాష్ట్రాన్ని సైకో పాలించాడని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ రోజుకూ తెలుగుదేశం పార్టీ అన్ కండిషనల్‌గా కొనసాగుతొందన్నారు. అయితే మనం ఏమి అడిగినా కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తుందని వివరించారు. ఎక్కడైతే పవన్ అన్నపై దాడి చేశారో.. అక్కడే తనపై దాడి చేశారన్నారు. ఆ క్రమంలో నిలబడ్డాం కానీ.. భయపడలేదని ఆయన స్పష్టం చేశారు. ఎస్ఐ వచ్చి రాత్రికి రాత్రి 52 మందిని రాజమండ్రి జైలుకు పంపించాడన్నారు. 151 స్థానాలు గెలిచిన పార్టీకి 11 స్థానాలను మాత్రమే ప్రజలు ఇచ్చారంటే.. మనం ఒళ్ళు దగ్గర పెట్టుకుని పని చేయాల్సి ఉందని కూటమిలోని పార్టీల కేడర్‌కు సూచించారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఫించన్ అందిస్తుందని చెప్పారు. రాష్ట్రం కోసం.. దేశ కోసం.. మనం పని చేయాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి డెవలప్డ్ కంట్రీ గా నిలబడాలనేది ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కల అని మంత్రి నారా లోకేష్ గుర్తు చేశారు.

# రెచ్చిపోయిన మావోయిస్టులు.. భారీ సంఖ్యలో జవాన్లు మృతి

మొదటి పేజి తరువాయి



ఈ సంఘటన సోమవారం బెద్రే - కుత్రు రహదారిపై చోటు చేసుకుంది. మరోవైపు శనివారం ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్ పూర్, దంతెవాడ జిల్లా సరిహద్దుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టుల సంఖ్య ఐదుకి పెరిగింది. మావోయిస్టుల కోసం ప్రత్యేక భద్రత దళంతోపాటు పోలీసులు సంయుక్తంగా నారాయణ్ పూర్, దంతెవాడ జిల్లాల సరిహద్దుల్లో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ విషయాన్ని మావోయిస్టులు గమనించి.. కాల్పులకు తెగబడ్డారు. దీంతో భద్రతా దళాలు సైతం వెంటనే స్పందించి.. ఎదురు కాల్పులకు దిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో తొలుత నలుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు ప్రకటించారు. అయితే అదే ప్రాంతంలో మరో మావోయిస్ట్ మృతదేహాన్ని భద్రత దళాలు గాలింపు చర్యల్లో భాగంగా గుర్తించాయి. దీంతో సదరు ఎన్ కౌంటర్‌లో మరణించిన వారి సంఖ్య ఐదుకు పెరిగింది. ఇక వీరిలో ఇద్దరు మహిళలని భద్రతా దళాలు వివరించాయి.ఈ ఎన్ కౌంటర్‌లో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సైతం మరణించిన విషయం విధితమే.

### లోయలో పడిన బస్సు.. నలుగురు మృతి, 32 మందికి గాయాలు

నారాయణ్‌పూర్, బస్తర్, కండగావ్, దంతేవాడ జిల్లాల్లో మావోయిస్టుల కోసం శుక్రవారం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ గాలింపు చర్యలు ప్రారంభించిన సంగతి తెలిసిందే. మరోవైపు దేశంలో మావోయిస్టులను నిర్మూలనకు కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందులోభాగంగా మావోయిస్టులు లొంగిపోయి.. జన జీవన స్రవంతిలో కలిసి పోవాలని పిలుపు నిచ్చింది. అలా లొంగిపోయిన వారికి జీవనోపాధి సైతం కల్పిస్తుంది. ఆ క్రమంలో దేశంలోని చాలా రాష్ట్రాల్లో మావోయిస్టుల ప్రభావం దాదాపుగా తగ్గిపోయింది. కానీ ఛత్తీస్‌గఢ్‌లో వారి ప్రభావం ఉంది. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతకు కేంద్రం ప్రత్యేక చర్యలు చేపట్టింది. దీంతో ఆ రాష్ట్రంలో తరచు మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య కాల్పులు, ఎదురు కాల్పులు చోటు చేసుకొంటున్నాయి. ఇక 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించుకొన్న సంగతి తెలిసిందే. అనుకొన్న లక్ష్యాన్ని చేరుకొనేందుకు కేంద్రం వడి వడిగా అడుగులు వేస్తోంది. అదీకాక ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల హింసపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రత్యేక దృష్టి సారించారు. ఆ క్రమంలో ఇటీవల ఆయన ఆ రాష్ట్రంలో సైతం పర్యటించారు. ఈ సందర్భంగా లొంగిపోయిన మావోయిస్టులతో సమావేశమయ్యారు. అలాగే మావోయిస్టు బాధిత కుటుంబాలతో సైతం ఆయన భేటీ అయ్యారు. ఇక మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ సమక్షంలో 11 మంది మావోయిస్టులు గడ్చిరోలి పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయిన సంగతి తెలిసిందే. వారిలో మల్లోజుల వేణుగోపాల రావు భార్య తారక్క సైతం వారిలో ఉన్నారు.

# రెరా అధికారులపై మంత్రి నారాయణ ఆగ్రహం

మొదటి పేజి తరువాయి



విజయవాడ, జనవరి 6: రెరా అధికారులపై మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టడంపై మంత్రి ఫైర్ అయ్యారు. ఏపీ రెరాలో పెండింగ్ దరఖాస్తులపై మంత్రి ఈరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రెరా అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెరాలో అనుమతుల కోసం నెలల తరబడి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి పలువురు బిల్డర్లు, డెవలపర్లు తీసుకొచ్చారు. ఎనిమిది నెలలుగా ఎందుకు దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే దరఖాస్తురాదులను వేధింపులకు గురి చేస్తున్నట్లు మంత్రికి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరిస్తున్నారని కొంతమంది అధికారుల తీరుపై మండిపడ్డారు. అంశాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై మంత్రి నారాయణ ఆరా తీశారు. రెరా అధికారులతో నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి ఏపీ రెరాకు సంబంధించి అనేక వినతులు వచ్చాయని.. 167 దరఖాస్తులు షార్ట్ ఫాల్స్ పంపారని తెలిపారు. పరిష్కారం కావడంలేదని కొన్ని ఫిర్యాదులు వచ్చాయన్నారు. "మా సమాచారం అందుకుని 30 మంది క్లయింట్లు, ప్రతినిధులు వచ్చారు. అనేక అంశాల పై ఈరోజు వారితో చర్చించాం. ఇబ్బందులు పరిష్కారం కోసం కొన్ని సూచనలు చేశాం. ఇతర రాష్ట్రాల్లో అమలు చేసిన విధానాలను కూడా కొన్ని పరిశీలించాం. కమిటీ వేసి మరింత సరళతరంగా ఉండేలా చూస్తాం. అపార్ట్‌మెంట్, విల్లాలుకొనే వారు నష్టపోకుండా చూస్తాం. ప్రకటనలు చూసి కొనేవారు మోసపోకూడదనే రెరా తీసుకు వచ్చాం. అక్కడ ఉన్న సదుపాయాలు అగ్రిమెంట్ ప్రకారం ఉన్నాయా లేదా అనేది రెరా అథారిటీ పరిశీలిస్తుంది. నాలుగైదు అంశాలు మినహా అన్ని సమస్యలు పరిష్కరించాం" అని మంత్రి వెల్లడించారు. 2016 లో రెరా చట్టం అమల్లోకి వస్తే 2017 నుంచి నిబంధనలు అమలు చేస్తున్నామన్నారు. 167 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా ఈనెలాఖరుకు పరిష్కరించాలని ఆదేశించామన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులు పడ్డారని.. ఇప్పుడు వీటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ఆఫ్ లైన్‌లో జరిగే విధానాన్ని ఆన్ లైన్‌లోకి తెస్తామన్నారు. టీడీఆర్ బాండ్‌లను తాత్కాలికంగా అన్ని చోట్లా ఆపామన్నారు. తణకు అంశంపై విచారణ పూర్తి అయ్యాక సీఎం చంద్రబాబుతో చర్చిస్తామని తెలిపారు. శుక్రవారం , శనివారం మధ్యాహ్నం మున్సిపల్ కమీషనర్‌లతో మాట్లాడానని.. ఈరోజు సాయంత్రం కూడా కాన్ఫరెన్స్ పెట్టినట్లు చెప్పారు. 822 టీడీఆర్‌లు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈనెలాఖరులోపు వీటిని కూడా పూర్తి చేస్తామని స్పష్టం చేశఆరు. విశాఖలో అత్యధికంగా 184 టీడీఆర్‌లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ బాగా అభివృద్ధి చెందాలని.. అనుమతుల విషయంలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని చెప్పారు. అన్ని రకాల నిబంధనలు పరిశీలించి సరళ తరం చేస్తామన్నారు. సెంట్రల్ యాక్ట్ ప్రకారం లిబరైజ్ చేస్తున్నామని వెల్లడించారు. బిల్డర్లు కూడా నిబంధనలు పాటించి నిర్మాణాలు చేయాలని కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని.. సద్వినియోగం చేసుకోవాలన్నారు. చాలా మంది బిల్డింగ్‌లు నిర్మించారని.. సెంట్రల్ యాక్ట్ ప్రకారం మార్పులను రెరా సూచనలు చేస్తుందన్నారు. బిల్డర్లకు పూర్తిగా చెల్లిస్తే రిజిస్ట్రేషన్ చేయాల్సిందే అని స్పష్టం చేశారు. డబ్బు పెండింగ్‌లో ఉన్నప్పటికీ కొంతమంది ఫిర్యాదు చేస్తున్నారన్నారు. కోర్టులో ఉన్న అంశాలు అక్కడ పరిష్కారం అయ్యాకే అనుమతి ఇస్తామని తెలిపారు. నూతనంగా విధి విధానాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. " రెరాపై ఫిర్యాదులు వచ్చాయనే నేను ఈరోజు పరిశీలించా. యాక్ట్‌లో లేని అంశాలు కొన్ని పెట్టినందున కొన్ని ఇబ్బందులు వచ్చాయి. ఆఫ్‌లైన్ కాకుండా ఇక ఆన్‌లైన్‌లోనే రెరా కార్యకలాపాలు వచ్చే నెల నుంచి అమలు చేసేలా చూస్తాం" అని మంత్రి నారాయణ ప్రకటించారు.

# మూడు నెలల్లో మేము ఇవ్వబోయే ఉద్యోగాలు ఇవే..

మొదటి పేజి తరువాయి

విద్యార్థులను చూస్తుంటే తన కాలేజ్ రోజులు గుర్తుకు వస్తున్నాయని చెప్పారు. తాను కష్టకాలంలో ఉన్నప్పుడు తనకు తోడుగా ఉన్నది తన మిత్రులు, బంధువులు అనే చెప్పారు. టీడీపీకి ఉండి నియోజకవర్గం కంచుకోట అన్నారు. ఆర్ఆర్ఆర్ అంటే రియల్, రెస్పాన్సిబుల్ అండ్ రెబల్ అని కొనియాడారు. ఏ పోలీసులయితే ఆయనను కొట్టారో వారికి సొంత నిధులతో వాహనాలు కొనిచ్చారని చెప్పారు. ఏపీ చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని... ప్రతీనెల రూ. 4 వేల కోట్లతో ప్రభుత్వం నడుస్తుందని చెప్పారు. ఈ సంక్షోభాన్ని విద్యార్థులు ఒక అవకాశంగా మలుచుకోవాలని చెప్పారు. విద్యాశాఖ చాలా కష్టమైన శాఖ అని తెలిపారు. కష్టమైన శాఖలను ఎంచుకోవడం తనకు ఇష్టమన్నారు. కష్టకాలంలో మనతో నిలబడిన వారితో కలిసి వెళ్లాలని చెప్పారు. కేజీ నుంచి పీజీ వరకు పాఠ్యాంశాలను మార్చాలని భావిస్తున్నామని అన్నారు. పాఠ్య పుస్తకాల్లో రాజకీయ నాయకుల ఫొటోలు లేవు అని చెప్పారు. పార్టీల రంగులు లేవు, తమకు ఆ పిచ్చి లేదని అన్నారు. చట్టాల్లో కాదు..మార్పు రావాల్సింది అవగావన పెంచుకోవడంలో రావాలని అన్నారు. ఆడ, మగ విషయాల్లో సమానత్వం రావాలని చెప్పారు. పాఠ్యాంశాల్లో ఆ అంశాలు ప్రతిబింబించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. డ్రగ్స్ వద్దు క్యాంపెయిన్ రూపొందించామని తెలిపారు. విద్యార్థులు అటువంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వద్దు బ్రో.. డోంట్ బీ ముఖేష్ అంటూ మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.

### రతన్ టాటా మానవతావాది: ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు

రతన్ టాటా మానవతావాది అని ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు తెలిపారు. లక్షలాదిమందికి ఉపాధి కల్పించిన మహా పారిశ్రామిక వేత్త అని చెప్పారు. సంక్రాంతి పండుగలోపు రతన్ టాటా విగ్రహావిష్కరణ చేయాలని భావించామన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే తత్వం రతన్ టాటాది అని చెప్పారు. గ్రామాల అభివృద్ధిలో స్థానికుల సహకారం అవసరమని ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు అన్నారు.

### దేశభక్తి, ప్రజాసేవే ధ్యేయంగా రతన్ టాటా ఎదిగారు: కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

రతన్ టాటా ప్రపంచ పారిశ్రామిక వేత్తల్లో దేశభక్తి, ప్రజాసేవే ధ్యేయంగా ఎదిగిన వ్యక్తి అని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ ప్రశంసించారు. వ్యాపారం అంటే డబ్బు సంపాదించడమే కాదని చాటిచెప్పిన వ్యక్తి అని కొనియాడారు. అందుకే ఆయన ప్రపంచ కుబేరుల జాబితాలో ఆయన పేరు కనిపించదన్నారు. భారత దేశానికి వ్యతిరేకంగా ఏ దేశం మాట్లాడినా, దేశ ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ దేశానికైనా తన ఉత్పత్తులు ఆపేసిన వ్యక్తి రతన్ టాటా అని తెలిపారు. ఆయన చనిపోయినప్పుడు సాధారణ ప్రజలు కంటతడిపెట్టారని అన్నారు. ఆయన విగ్రహం ఆవిష్కరణకు ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు తీసుకున్న చొరవ అభినందనీయమని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో తనకు భరోసా ఇచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని ఉద్ఘాటించారు. తాను గెలవాలని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులకు ఖచ్చితంగా చెప్పిన వ్యక్తులు చంద్రబాబు నాయుడు, లోకేష్‌లు అని తెలిపారు. సీఎం చంద్రబాబు రాజకీయంగా గతంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలు మనకు నచ్చకపోవచ్చు అని చెప్పారు. కాని అభివృద్ధి విషయంలో, సమన్వయం విషయంలో ఆయనకు ఎవరూ తక్కువ కాదని స్పష్టం చేశారు. మన మధ్య సమన్వయం దెబ్బతింటే, పార్టీల పరంగా మనకన్నా ప్రజలు ఎక్కువగా నష్టపోతారని అన్నారు. సమన్వయం దెబ్బతింటే మళ్లీ సైకో అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ పేర్కొన్నారు.

# ఆ వార్త విని మనస్సు కలచివేసింది.. పవన్

మొదటి పేజి తరువాయి

అయితే ఏడీబీ రోడ్డుపై ప్రమాదంలో యువకుల మృతిచెందడంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. యువకుల మృతి బాధాకరమని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ మేరకు ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. కాకినాడ రాజమహేంద్రవరం నగరాల మధ్య ఉన్న ఏడీబీ రోడ్డు ఛిద్రమైపోయిందని చెప్పారు. గత ఏడేళ్లలో ఈ రోడ్డు గురించి పట్టించుకోలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో పాడైపోయిన ఈ రోడ్డును బాగు చేస్తున్నామని అన్నారు. ఈ దశలో ఏడీబీ రోడ్డుపై చోటు చేసుకున్న ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారని తెలిసి ఆవేదనకు లోనయ్యానని అన్నారు. ఆరవ మణికంఠ, తోకాడ చరణ్ బైక్ మీద వెళ్తుండగా వాహనం ఢీ కొట్టడంతో ప్రాణాలు విడిచారని చెప్పారు. వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాకినాడ రాజమహేంద్రవరం నగరాల మధ్య ప్రయాణానికి ఎంతో కీలకమైన రహదారి ఏడీబీ రోడ్డు అని తెలిపారు. జగన్ ప్రభుత్వం ఈ రోడ్డును విస్తరణ, పునర్నిర్మాణం గురించి పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. కనీస నిర్వహణ పనులు కూడా చేపట్టలేదన్నారు. సరైన విద్యుత్ దీపాలు కూడా లేవు అని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏడీబీ రోడ్డు పనులు చేపట్టిందని తెలిపారు.ఈ దశలో చోటు చేసుకున్న ప్రమాదం బాధాకరమన్నారు. ఈ ప్రమాదంలో మరణించిన యువకులు గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ వేడుక నుంచి తిరిగి ఇళ్లకు వెళ్తున్న సమయంలో దుర్మరణానికి గురయ్యారని అన్నారు. ఇళ్లకు సురక్షితంగా వెళ్లాలని ఆ వేడుకలో విజ్ఞప్తి చేశానని చెప్పారు. జనసేన పార్టీ తరఫున మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఇక నుంచి పిఠాపురం నియోజకవర్గ పర్యటనలకు ఏడీబీ రోడ్డు మీదుగానే రాకపోకలు సాగించాలని నిర్ణయించుకున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు.

వ్యాన్ ఢీకొని యువకుల మృతి

కాకినాడ జిల్లా గైగోలుపాడుకు చెందిన ఆరవ మణికంఠ (23), తోకాడ చరణ్(22) బైక్‌పై శనివారం రాజమహేంద్రవరం రూరల్ మండలం వేమగిరిలో జరిగిన గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వచ్చారు. జనం ఎక్కువగా ఉండటంతో తిరిగి కాకినాడ బయలుదేరారు. రాత్రి 9.30 గంటలకు వడిశలేరులో ఎదురుగా వస్తున్న వ్యాన్ వీరి బైక్‌ను బలంగా ఢీకొట్టగా తీవ్రగాయాలపాలయ్యారు. దీంతో ఇద్దరినీ వారి స్నేహితులు 108 వాహనంలో పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మణికంఠ మృతిచెందాడని వైద్యులు తెలిపారు. కొనఊపిరితో ఉన్న చరణ్‌ను చికిత్స నిమిత్తం కాకినాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ రాత్రి 12.15 గంటలకు మృతిచెందాడు. మృతుల స్నేహితుడు శశిశ్రీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ టి.కృష్ణసాయి తెలిపారు.

# న్యాయవాదుల సమక్షంలో విచారించాలని కేటీఆర్ డిమాండ్

మొదటి పేజి తరువాయి

దీంతో ఏసీబీ ప్రధాన కార్యాలయం వద్ద తీవ్ర ఉత్కంఠ కనిపించింది. తన హక్కులను వినియోగించుకుంటానని పోలీసులను కేటీఆర్ కోరారు. తనతో పాటు న్యాయవాదులను అనుమతించాలని కోరారు. కానీ పోలీసులు ససేమీరా అన్నారు. విచారణకు ఒక్కరికే అనుమతి ఉందని పోలీసులు స్పష్టం చేశారు. పోలీసుల తీరుపై కేటీఆర్ అభ్యంతరం తెలిపారు. తనతో పాటు న్యాయవాదులను అనుమతించాల్సిందేనని పట్టుబట్టారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత ఏర్పడింది. న్యాయవాదులతో కలిసి తనను అనుమతించాలని పోలీసులను డిమాండ్ చేస్తూ ఆయన కాసేపు ఏసీబీ కార్యాలయం ఎదుటే వేచి చూశారు. చట్టం ప్రకారం తనకు ఉన్న హక్కులను ఉపయోగించుకోనివ్వాలన్నారు. న్యాయవాదిని అనుమతించకపోవడంపై ఆయన రోడ్డు పైనే తన నిరసనను తెలిపారు. తన స్పందనను రాతపూర్వకంగా పోలీసులకు అందించారు. చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. న్యాయవాదితో కలిసి తనను లోనికి అనుమతించకపోవడంతో ఆయన వెనక్కి వెళ్లారు. ఏసీబీ కార్యాలయం నుంచి నేరుగా తెలంగాణ భవన్?కు వెళ్లారు.

## కేటీఆర్‌పై కేసు పెడితే రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు

గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలో భద్రకాళి ట్యాంక్ బండ్, టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి వెల్లడించారు. వరంగల్ రీజియన్‌కు తెలంగాణ ఆర్టీసీ కేటాయించిన 112 ఎలక్ట్రిక్ బస్సుల్లో ఇవాళ(సోమవారం) 50 బస్సులను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రారంభించారు. హనుమకొండ బాలసముద్రం హయగ్రీవాచారి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి బస్సులను ప్రారంభించారు. మరో 25 బస్సులను సంక్రాంతి లోపు, మిగతా వాటిని ఆ తర్వాత ప్రారంభిస్తామని పొంగులేటి తెలిపారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముగ్గురు మంత్రులూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. "పర్యావరణానికి హాని కలగకుండా తెలంగాణ ఆర్టీసీని అప్డేట్ చేస్తున్నాం. అందుకే ఎలక్ట్రికల్ బస్సులను అందుబాటులోకి తెస్తున్నాం. హైదరాబాద్‌కు ఏ టెక్నాలజీ వచ్చినా వెంటనే దాన్ని వరంగల్‌కూ తెస్తాం. ఉమ్మడి ఏపీలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. 4.5 లక్షల గృహాలను ఇప్పుడు మొదటి విడతలో ఇస్తాం. రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లు కట్టిస్తాం. అన్ని మండలాల్లో మోడల్ ఇందిరమ్మ గృహాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం. సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ చేస్తాం. ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని పంపించాం. 80 లక్షల మంది ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వాటిని స్క్రూటినీ చేసి పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా లబ్ధిదారులకు అందిస్తాం. దరఖాస్తు చేసుకోని వారు భయపడాల్సిన పనిలేదు. ఇందిరమ్మ గృహాలు అనేది నిరంతర ప్రక్రియ, అర్హులకు తప్పకుండా ఇస్తాం. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేసి అందిస్తాం. రైతు భరోసాపై వేలాది మంది రైతుల అభిప్రాయాలను సేకరించిన తర్వాతే నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎకరానికి రూ.12 వేలు చొప్పున రైతు భరోసా కింద ఇవ్వాలని నిర్ణయించాం.

## వ్యవసాయం ఇండిపెండెంట్ ఫిలిం పాటను ప్రారంభించిన మద్దూరి



పులివెందల (కదిలించే వార్త) జనవరి 06: వ్యవసాయం ఇండిపెండెంట్ ఫిలిం చిత్రంలోని పాటను ఆదివారం మాజీ పట్టణ అధ్యక్షుడుమద్దూరి వెంకట్రామిరెడ్డి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణపల్లి గ్రామంలో ఆయన నివాసంలో ఈ చిత్రంలోని పాటను క్యాప్ కొట్టిప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొడ్యూసర్ సా రెడ్డి గంగాధర్ రెడ్డి, డైరెక్టర్ రఘు ఆధ్వర్యంలో చిత్రీకరించిన ఈ లఘు చిత్రం లోని పాట చాలా అద్భుతంగా ఉందన్నారు. అబ్బా టీవీ హరిప్రసాద్, ఈ లఘు చిత్రంలో నటించడం జరిగిందన్నారు. ఇండిపెండెంట్ ఫిల్ములు యూట్యూబ్లో మనిషికి ఆనందాన్ని కలిగిస్తున్న అన్నారు. ఖాళీగా ఉన్న సమయాలలో మనసు ప్రశాంతత కోసం ఈ లఘు చిత్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. అనంతరం వ్యవసాయం పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ప్రొడ్యూసర్ సా రెడ్డి గంగాధర్ రెడ్డి ని దృశ్యాలతో పూలహారంతో సత్కరించారు. ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ సారెడ్డి గంగాధర్ రెడ్డి, మా ఊరి సినిమా ప్రొడ్యూసర్ మంజునాథ్ రెడ్డి, అన్నా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, అమర్ యాదవ్, నటులు రైతుబిడ్డ హరి, మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పటాన్, చిక్కని హరి, మురళి, రాఘవేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హైందవ శంఖారావం భారీ బహిరంగ సభ లో పులివెందుల హిందువులు



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 06: విజయవాడ లో జరిగిన హైందవ శంఖారావం భారీ బహిరంగ సభ లో ప్రతెక్య ట్రెయిన్ లో బస్ ల లో వెళ్లి మన పులివెందుల హిందూ బందువులు 500 మంది పాల్గొని ఆ సభ పెద్దలు చిన జీయర్ స్వామి,రాధ మనోహర్ దాస్,భారతం సత్యవాణి గారు,అయోధ్య ట్రస్ట్ చైర్మన్ గారు మరియు150 మంది పీఠాధిపతులు మన బ్రహ్మం గారి మటం వీరజనాధ స్వామి మరియు విశ్వ హిందూ పరిషత్ కేంద్ర రాష్ట్ర ప్రతినిధులు సభ వేదిక ని అలంకరించి ఈ కార్యక్రమం కి లక్షలాది హిందూ బందువులు ఆనందోస్తవం తో పాల్గొన్నారు.

## 11 న వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 06: పులివెందుల పట్టణం లోని వైయస్ఆర్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ అకాడమీ క్రీడా మైదానంలో నెహ్రూ యువ కేంద్రం మరియు ఎస్ సిఎస్ఆర్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి ల సంయుక్త సహకారంతో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఒక ప్రకటన లో తెలిపారు. గెలుపొందిన టీమ్ కి విన్నర్, రన్నర్ టీమ్ లకు నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రాలతో పాటు మెమెంటో లు అందజేయబడును. కావున పులివెందుల నియోజకవర్గం లోని వాలీబాల్ క్రీడాకారులు టీమ్ ల వారిగా 9966509364 కి సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవలసినదిగా ఆయన కోరారు.

## విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు ..

తొండూరు (కదిలించే వార్త) జనవరి 06: తొండూరు మండలం లోని గోటూరు, ఆగడూరు, సంతకొవ్వూరు, ఉడవగండ్ల, విద్యుత్ కేంద్రాల పరధిలో విద్యుత్తు అంతరాయం ఏర్పడుతుంది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు విద్యుతు ఉండదన్నారు. రైతులు, ప్రజలు సహకరించాలని తొండూరు విద్యుతు అధికారి ఓబులేసు తెలిపారు.

## ధర్మవరం నియోజకవర్గ తుది ఓటర్ జాబితాను విడుదల చేసిన ఆర్డీఓ మహేష్.



ధర్మవరం (కదిలించే వార్త) జనవరి 06: నియోజకవర్గంలోని ధర్మవరం, ధర్మవరం రూరల్, తాడిమర్రి, బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాల నియోజకవర్ గం తుది ఓటరు జాబితా-2025 విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గంలో తుది ఓటరు జాబితా లో మొత్తం పురుషులు 1,22,028 ఓటర్లుగా, స్త్రీలు 1,24,247 ఓటర్లుగా, థర్డ్ జెండర్ 20 ఓటర్లుగా మొత్తం 2,46,295 ఓటర్లుగా నమోదు కావడం జరిగిందని తెలిపారు. మండలాల వారిగా వెళితే ధర్మవరం పట్టణం లో పురుషులు 52,053 ఓటర్లు, స్త్రీలు 53,524 ఓటర్లు, ఇతరులు 14 వెరసి 1, 05,591 మంది ఓటర్లు కలరని, ధర్మవరం రూరల్ పరిధిలో పురుషులు 17,280 ఓటర్లు, స్త్రీలు 17,395 ఓటర్లు, ఇతరులు ఒకటి వెరసి 34,676 మంది ఓటర్లు, తాడిమర్రి మండలంలో పురుషులు 12,857 ఓటర్లు, స్త్రీలు 12,756 ఓటర్లు, ఇతరులు ఒకటి కలుపుకొని మొత్తం 25,614 మంది ఓటర్లు, ముదిగుబ్బ మండలంలో పురుషులు 23,691 ఓటర్లు, స్త్రీలు 24, 021 మంది ఓటర్లు, ఇతరులు 1 కలిపి 47,713 మంది, బత్తలపల్లి మండలంలో పురుషులు 16,147 మంది ఓటర్లు, స్త్రీలు 16, 551 మంది ఓటర్లు ఇతరులు మూడు కలిపి 32,701 మంది ఓటర్లు కలరని తెలిపారు. మొత్తం నాలుగు మండలాలలో ఓటర్లు 2, 46,295 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.

## ధర్మవరం నియోజకవర్గంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత ఉద్యోగావకాశాలు... మంత్రి నియోజక ఇన్చార్జ్ హరీష్ బాబు.



ధర్మవరం (కదిలించే వార్త) జనవరి 06: ధర్మవరం నియోజకవర్గం లోని నిరుద్యోగ యువతీ యువకులకు "ఉచిత ఉద్యోగం కల్పించే" విస్తృతమైన అవకాశాలు అందించే జాబ్ మేళా జనవరి 9వ తేదీ, 2025 న ధర్మవరం సిఎన్బి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లుమంత్రి నియోజక ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరంలో నిర్వహించే జాబ్ మేళాకు యువతీ యువకులు ఉద్యోగం కొరకు ఎవరూ కూడా డబ్బులు ఇచ్చి మోసపోకండి అన్నారు. మీ ప్రతిభను బట్టి జాబ్ లోకి తీసుకుంటారు అని తెలిపారు. అలా ఎవరైనా జాబ్ కొరకు డబ్బులు డిమాండ్ చేస్తే 8688466361, 7998256789 కు సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ జాబ్ మేళా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సంస్కృతి సేవా సంస్థ సౌజన్యంతో నిర్వహించబడుతోంది అని తెలిపారు. ఈ జాబ్ మేళాలో దాదాపు 90 ప్రముఖ కంపెనీలు తమ ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువతీ, యువకులకు అందించేందుకు పాల్గొంటున్నాయని తెలిపారు.అందరికీ హర్షవంతమైన ఉద్యోగ అవకాశాలకై ఈ జాబ్ మేళా ఒక గొప్ప అవకాశం అని,ఈ జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకుని తమ జీవనోద్దేశాలను సాధించగలుగుతారు అని తెలిపారు. కావున అద్భుతమైన అవకాశాన్ని కోల్పోకుండా, నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ, యువకులు అందరూ పాల్గొని, ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు "జాతీయ సేవా పథకం కార్యక్రమం




పులివెందుల (కదిలించే వార్త) జనవరి 06: పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలకు చెందిన నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు "జాతీయ సేవా పథకం" లో భాగంగా ఏడు రోజుల పాటు అనగా 04 జనవరి నుండి 10 జనవరి వరకు పులివెందుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ప్రత్యేక శిభిరాన్ని నిర్వహిస్తున్నారు. మూడవ రోజు సోమవారం అనగా 06 జనవరి న గ్రామంలో "స్వచ్ఛ భారత్ కార్యక్రమం" నిర్వహించారు అనంతరం "పండ్లు మరియు కూరగాయల విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ ప్రదర్శన" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ పాల్గొన్నారు. నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు గ్రామంలోని మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు అంగన్వాడీ ప్రీస్కూల్ పరిసర ప్రాంతాలలో చెత్తను తొలగించారు, ఈ మూడు పాఠశాలల పరిసర ప్రాంత మురుగునీటి కాలువల పూడికలును మొత్తం తీసివేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు స్వచ్ఛ భారత్ నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు అతి సులువుగా బొప్పాయి జామ్, టూటి ఫ్రూటి, మొదలగు ఇతర ఆహార పదార్థాల తయారీ విధానాలు స్వయంగా ప్రదర్శన చేసి చూపించారు. ఈ సందర్భంగా అధ్యాపకురాలు డాక్టర్ కీర్తి రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి విలువ ఆధారిత ఉత్పత్తుల యొక్క ఆవశ్యకత, వాటి ఉపయోగాలు గ్రామస్థులకు విపులంగా వివరించారు. ఈ సందర్భంగా బయట కంపెనీల తో పోలిస్తే కళాశాల వారు తయారు చేసిన జామ్ చాలా స్వచ్ఛముగా సులభమైన పద్ధతిలో ఉందని కొందరు గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ ఎమ్. మాధవ మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ సౌకర్యాలు చూడుటకు, శిక్షణా కార్యక్రమాలలో పాల్గొనుటకు గ్రామస్థులను కళాశాలకు ఆహ్వానించారు. దీనికి బదులిస్తూ కొందరు గ్రామస్థులు తదుపరి కళాశాల నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొనటానికి ఆసక్తిగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహవంతులైన గ్రామస్థులు, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, కళాశాల జాతియ సేవా పథకము కార్యక్రమ అధికారులు డాక్టర్. జయమ్మ మరియు డాక్టర్ నివేదిత, అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్. జాకిర్ బాషా, కె. సుబ్బారెడ్డి, నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటాం

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 06: పులివెందులలో పురాణ ప్రసిద్ధి చెందిన శ్రీకృష్ణదేవరాయల నాటి కాలంలో నిర్మితమైన శ్రీ రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ధనుర్మాసాన్ని పురస్కరించుకొని సోమవారం ఆలయంలో శ్రీ రంగనాథ స్వామిని వారు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అలాగే ఆలయ పరిసరాలను పరిశీలించి వివరాలను ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకటరమణ అని అడిగి తెలుసుకున్నారు. ఆలయంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులు, అవసరమైన ఇతర అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్సీరాంగోపాల్ రెడ్డికి ఈవో వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ రంగనాథ స్వామి ఆలయ ఎంతో మహిమాన్వితమైనదని , చిన్నప్పటినుంచి ఆలయాన్ని చూస్తూనే ఉన్నానని ఆలయ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఇక్కడ నిలిచిపోయిన అభివృద్ధి పనులను కొనసాగిస్తామని, నిలిచిపోయిన సదరు అభివృద్ధి కార్యక్రమాలను ఆలయ కార్యవర్గం తమ దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. అనంతరం ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లపై ఈవో వెంకటరమణతో చర్చించారు. అంతకుమునుపు ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ, గిరిధర శర్మలు వేదమంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గుప్తా మెడికల్ అధినేత మేడం దినేష్ కుమార్, డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ శివశంకర్ ,శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు,టిడిపి నాయకులు టైలర్ శివారెడ్డి, జర్నలిస్ట్ జయరాం రెడ్డి, తదితరు నాయకులు వెంట ఉన్నారు.



## తేనెటీగల పరిశ్రమ - ప్రయోజనాలపై సర్టిఫికెట్ కోర్సు ముగింపు కార్యక్రమం




పులివెందుల (కదిలించే వార్త) జనవరి 06: ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల,పులివెందులలోని జువాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో తేనెటీగల పరిశ్రమపై సర్టిఫికెట్ కోర్సు నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా తేనెటీగలు ఎన్ని రకాలు వాటిని ఉపయోగించి ప్రపంచ జనాభాకు సరిపోయే తేనెను పరిశ్రమ ద్వారా ఎలా ఉత్పత్తి చేయవచ్చు ,చెక్క బాక్స్ లను ఉపయోగించి వాటిలో మేలు రకపు రాణి,కూలి,మగ తేనెటీగలను తీసుకొని కాలనీ లాగా ఏర్పరచి తేనెను ఉత్పత్తి చేయటం పై, తేనెటీగలు,తేనె పట్టు,తేనె ఉపయోగాల గురించి సోదాహరణంగా వివరించి జువాలజీ విద్యార్థులలో తేనెటీగల పరిశ్రమ స్థాపించి అనేకులకు ఉపాధి కల్పించునట్లు ప్రోత్సహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్.బి. శ్రీనివాసులు పాల్గొని సర్టిఫికెట్స్ విద్యార్థులకు అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ ఎల్ సుధీర,డాక్టర్ సి బాల నారాయణ, కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్.యు శ్రీనిత, జనార్ధన పాల్గొనడం జరిగినది.

## అన్యాయంగా సస్పెండ్ చేసిన 30 మంది డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవాలి

### డి ఎం డౌన్ డౌన్.. అంటూ నినాదాలు

### ఆర్టీసీ బస్టాండ్ లో అద్దె బస్సు డ్రైవర్ల నిరసన




పులివెందుల (కదిలించే వార్త) జనవరి 06: పులివెందుల పట్టణంలోని ఆర్టీసీ డిపో లో సోమవారం ఆర్టీసీ అద్దె బస్సుల డ్రైవర్లు విధులకు హాజరుకాకుండా డి ఎం డౌన్ డౌన్, డి ఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డి ఎం వేధింపులు తాళలేక ఉన్నామని, తమల్ని వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఆర్టీసీ డ్రైవర్లకు ఒక న్యాయం, అదే డ్రైవర్లకు ఒక న్యాయం చేస్తున్నారని, ఆర్టీసీ డ్రైవర్లు మూడు తప్పులు చేసిన సస్పెండ్ చేయకుండా క్షమించి వదిలేస్తారని,అదే అద్దె బస్సు డ్రైవర్లు ఒక చిన్న తప్పు చేసిన సస్పెండ్ చేస్తారన్నారు.కోర్టు ఆదేశాల మేరకు 30 ఎంజి లోపు వచ్చిన వారిని సస్పెండ్ చేయకూడదని ఆంక్షలు ఉన్నప్పటికీ, ఈ నియమాలను పాటించకుండా 18 శాతం రావడంతో 30 మంది డ్రైవర్లను సస్పెండ్ చేశారన్నారు. అలాగే దగ్గు మందు తాగినా కూడా సస్పెండ్ చేయడం దారుణమన్నారు. గత ఎన్నో సంవత్సరాల నుంచి ఆర్టీసీ అద్దె బస్సులో పనిచేస్తున్న ఇలాంటి వేధింపుల డిఎం ను ఎన్నడూ చూడలేదని డిఎం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీలో ప్రభుత్వ డ్రైవర్లకు ఏ నియమ నిబంధనలు ఉన్నాయో ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లకు కూడా ఆ నియమ నిబంధనలు వర్తింపచేయాలని, పులివెందుల ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్లు డిమాండ్ చేశారు.అనుభవం లేని డ్రైవర్ల ద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలు చేర్చే తామను అన్యాయంగా సస్పెండ్ చేస్తే తమతోపాటు తమకు కుటుంబాలు వీధిన పడతాయని, తమకు కూడా ఆర్టీసీ డ్రైవర్ల మాదిరే నియమ నిబంధనలు కల్పించాలని వారు అధికారులను కోరారు.

## బాల్య వివాహాలపై అవగాహన తప్పనిసరిగా తెలియజేయాలి

### పిడి వనజ అక్కమ్మ సూపర్వైజర్ జ్యోతి



గార్లదిన్నె (కదిలించే వార్త) జనవరి 06: గార్లదిన్నె మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రం నందు బేటి బచావో బేటి పడావో కిషోరి వికాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో ముఖ్య అతిథులుగా పిడి వనజ అక్కమ్మ సిడిపిఓ ఉమా శంకరమ్మ సూపర్వైజర్ జ్యోతి వాణిశ్రీ సమావేశం నిర్వహించగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలను ఎవరైనా ఎక్కడైనా నిర్వహిస్తే అలాంటివారిపై సంబంధిత శాఖ అధికారులకు సమాచారాన్ని తెలియజేయాలని అలాగే ప్రతి అంగనవాడి కేంద్ర పరిధిలో ఉన్నటువంటి గృహనివాసులకు బాల్యవివాహాలపై తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలలో తల్లిదండ్రులకు వాటివల్ల జరిగే ప్రమాదాలపై తప్పనిసరిగా తెలియజేయాల్సినటువంటి బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని వారు తెలిపారు అలాగే బడి మానేసినటువంటి పిల్లల తల్లిదండ్రులకు పిల్లలను తప్పనిసరిగా బడులలో చేర్పించే విధంగా ప్రతి ఒక్కరూ చదువుకునే అవకాశాలను కల్పించేటువంటి అవగాహన కార్యక్రమాలను కూడా తెలియజేయాలని ఎక్కడైనా గ్రామీణ ప్రాంతాలలో పట్టణ ప్రాంతాలలో ఆడపిల్లలను ఎవరైనా అపహరించేటువంటి విధి విధానాలు ఎక్కడైనా కనిపించినా వాటిపైన కూడా అధికారులకు తెలియజేయాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి దామోదరమ్మ ఎంపీఈవో 2 వెంకటరమణా నాయక్ సీనియర్ అసిస్టెంట్ బాబా ఫక్రుద్దీన్ ఏపీఎం మల్లికార్జున సిహెచ్ఓ లోకనాథ్ పిహెచ్ఎన్ అరుణ్ కుమారి సిఆర్పి వెంకట్రాముడు సచివాలయ మహిళా పోలీసులు పంచాయతీ కార్యదర్శులు పలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు



## సివిల్ సప్లై హమాలీ ఎగుమతి దిగుమతుల రేట్ల ఒప్పందాన్ని తక్షణమే అమలు చేయాలి

### - బొచ్చు కళ్యాణ్ సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి



పరకాల (కదిలించే వార్త) జనవరి 06: సివిల్ సప్లై హమాలీల ఎగుమతి దిగుమతి రేట్ల ఒప్పందం ప్రకారం జీవో విడుదల చేసి పెరిగిన రేట్లు 2024 జనవరి నుంచి సంవత్సరా కాలం ఏరియర్స్ చెల్లించాలని సివిల్ సప్లై కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నారు కాబట్టి ప్రభుత్వం తక్షణమే మీరు డిమాండ్లను పరిష్కరించాలని బొచ్చు కళ్యాణ్ సిపిఎం పార్టీ పరకాల పట్టణ కార్యదర్శి మాట్లాడుతూ పరకాల సివిల్ సప్లై గోదాం వద్ద కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ హమాలీల వేతన పందాన్ని వెంటనే అమలు చేయకపోవడంతో 2025 జనవరి 1నుండి రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై, జిసిసి హమాలీల కార్మికుల ఎగుమతి దిగుమతి రేట్ల ఒప్పందం 2023 డిసెంబర్ తో ముగిసింది 2024, 2025 నూతన రేట్ల ఒప్పందాన్ని కోసం హమాలీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వానికి అనేక దఫాలుగా విన్నవించిన నేపథ్యంలో నూతన రేట్లు. ఇతర సమస్యల పరిష్కారానికి 10 నెలల తర్వాత 03-10-2024 న అన్ని కార్మిక సంఘాల సమక్షంలో చర్చలు జరిపి ఎగుమతి దిగుమతి నూతన రేట్లు ప్రస్తుతం ఉన్న 26/- నుండి 29 రూపాలుగా అనగా 3/- రూపాయలు పెంచారు. ఈ పెరిగిన రేట్లు 2024 జనవరి నుండి అమలు చేస్తామని ఏరియాస్ తో సహా చెల్లిస్తామని, మహిళా కార్మికులకు గోధుమల సామర్థ్యాన్ని బట్టి ప్రస్తుతం ఇస్తున్నా వేతనం పైన 1000/-అదనంగా పెంచుతామని, బోనస్ 6,500 నుండి 7500కు,యూనిఫామ్ స్టిచ్చింగ్ చార్జి 1300 నుండి 1600 వరకు, దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీట్ బాక్స్ కి 800 నుండి 900 వరకు సివిల్ సప్లై హమాలీల వలె జెసిసి హమాలీలకు పిఎఫ్ సౌకర్యం కల్పిస్తామని ఇతర సమస్యల పరిష్కరిస్తామని కమిషనర్ సంబంధిత అధికారులు అంగీకరించడం జరిగింది. పై హామీలన్నీ వారం రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన సివిల్ సప్లై అధికారులు మూడు నెలలు గడిచిన ఒప్పందం ప్రకారం నేటికీ కనీసం జీవో విడుదల చేయలేదు. గత ఒప్పందాల సందర్భంలో చర్చలు జరిగిన తర్వాత జీవో విడుదల చేసి వెంటనే పెరిగిన రేట్ల ప్రకారం ఏరియర్స్ అందించడం జరిగేది. కానీ గత ఒప్పందాలకు భిన్నంగా సంవత్సరం కాలం గడిచిన నేటికి హమాలీల సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం హమాలీలను ఆర్థికపరంగా నష్టపరచడమే తప్ప మరొకటి కాదు అని ఆయన అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేనియెడల ఈ సమయంలో మరింత ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం పట్టణ నాయకులు మడికొండ ప్రశాంత్, బొచ్చు ఈశ్వర్, హమాలీ యూనియన్ నాయకులు గడ్డం సురేష్, మచ్చ శంకర్, మచ్చ సందీప్, బొచ్చు కృష్ణ, బొచ్చు బిక్షపతి, జూపాక చంద్రమౌళి, కొమ్ముల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పెన్షన్లు తనిఖీలు





తనకల్లు (కదిలించే వార్త) జనవరి 06: రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్, వికలాంగుల పెన్షన్ల తనిఖీలు,పునర్విచారణ కోసం ప్రభుత్వం సిద్ధమైంది. మంచానికే పరిమితమై రూ.15వేల పెన్షన్ తీసుకుంటున్న పెన్షన్ దారుల ఇళ్లకు వెళ్లి వైద్య బృందాలు పరీక్షలు నిర్వహించ నున్నాయి. నెలకు రూ. 6వేలు తీసుకుంటున్న 8 లక్షల మంది దివ్యాంగులకు దగ్గరలోని ప్రభుత్వాసుపత్రిలో పరీక్షలు నిర్వహించనున్నారు. తనిఖీల సమయంలో 18 ప్రశ్నలకు పెన్షన్ దారుల నుంచి సమాధానాలు రాబట్టాల్సి ఉంటుంది.

## 32 వ వార్షిక దినోత్సవం



చిలమత్తురు (కదిలించే వార్త) జనవరి 06: చిలమత్తురు మండల పరిదిలో 32 ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం జరిగింది ఈకార్యక్రమంలో సిఐటియు కోశాధికారి వెంకటేష్ అదేవిధంగా హిందూపురం ప్రాజెక్ట్ కార్యదర్శి ఎల్ శోభారాణి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు మండల కోశాధికారి వెంకటేష్ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యల తక్షణమే తీర్చాలని అదేవిధంగా రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యాలు కల్పించాలని మట్టి ఖర్చులకు 20000 ఇవ్వాలని పెన్షన్ సౌకర్యం కల్పించాలని సంక్షేమ పథకాల అమలు చేయాలని వివిధ యాప్లన్ని రద్దుచేసి ఒకేయాప్ గా మార్చాలని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు అండ్ వెల్పర్స్ పాల్గొనడం జరిగింది

## రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కి వినతి పత్రం అందజేసిన ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్



హనుమకొండ(కదిలించే వార్త) జనవరి 06:రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. ఎస్.ఎఫ్.ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 7200 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయన్నారు. విద్యార్థులు పెండింగ్లో ఉన్న బకాయిలు విడుదల కాకపోవడంతో గత రెండు మూడు సంవత్సరాల నుండి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. విద్యార్థులు సర్టిఫికెట్స్ తీసుకునే క్రమంలో ఫీజులు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని విద్యార్థులను కాలేజి యజ మన్యాలు ఇబ్బందులు పెడుతున్నారు అన్నారు అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనలు లేకపోవడంతో విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గురుకులకు సొంత భవనాలు నిర్మించాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ఇప్పటివరకు రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించలన్నారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఎస్.ఎఫ్. ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్, జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్ మంద వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాలపాటి దీన్నే ఆంజనేయస్వామి టెంకాయల వేలంపాట



నల్ల చెరువు మండలం **(కదిలించే వార్త) జనవరి 06:** నల్లచెరువు మండలం పరిధిలోని శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయ స్వామి దేవస్థానము యందు టెంకాయలు,పూజా సామాగ్రి విక్రయించు కొను హక్కు మరియు పూల హారలు విడిపూలు విక్రయించుకొను హాక్కునకు వేలము పాట నిర్వహించడం జరిగినది ఈ వేలము పాట కాలపరిమితి 07/01/2025 నుండి 06/01/2026 వరకు( ఇందులో శ్రావణమాసం నెల మినహాయించి . ఈ వేలము పాటలో 1.టెంకాయలు పూజా సామాగ్రి విక్రయించుకొను హక్కు (2,60,000/-) ( కె.రెడ్డెప్ప) 2. పూలహారాలు విడిపూలు విక్రయించుకొను హక్కు (28,000/-) ( బి. సాంబ శివ ) గారు వేలము పాట పాడటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ ఓ సి.రవీంద్ర రాజు పర్యవేక్షణ అధికారిగా బి.వెంకటేశ్వర్లు గారు (సీనియర్ అసిస్టెంట్) ( జిల్లా దేవాదాయ శాఖ కార్యాలయం పుట్టపర్తి) ఆలయ అర్చకులు నాగరాజు,రెడ్డెప్ప ,భక్తాదులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయ స్వామి దేవస్థానము యందు టెంకాయలు,పూజా సామాగ్రి విక్రయించు కొను హక్కు మరియు పూల హారలు టీవీ విడిపూలు విక్రయించుకొను హాక్కునకు వేలము పాట నిర్వహించడం జరిగినది ఈ వేలము పాట కాలపరిమితి 07/01/2025 నుండి 06/01/2026 వరకు( ఇందులో శ్రావణమాసం నెల మినహాయించి . ఈ వేలము పాటలో 1.టెంకాయలు పూజా సామాగ్రి విక్రయించుకొను హక్కు (2,60,000/-) ( కె.రెడ్డెప్ప) 2. పూలహారాలు విడిపూలు విక్రయించుకొను హక్కు (28,000/-) ( బి. సాంబ శివ ) గారు వేలము పాట పాడటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ ఓ సి.రవీంద్ర రాజు పర్యవేక్షణ అధికారిగా బి.వెంకటేశ్వర్లు గారు (సీనియర్ అసిస్టెంట్) ( జిల్లా దేవాదాయ శాఖ కార్యాలయం పుట్టపర్తి) ఆలయ అర్చకులు నాగరాజు,రెడ్డెప్ప ,భక్తాదులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి చేయండి
### -అడిషనల్ సిడిపిఓ యల్లమ్మ



కూడేరు **(కదిలించే వార్త) జనవరి 06:** అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తూ అంగన్ వాడి కేంద్రాల బలోపేతానికి కృషి చేయాలని అడిషనల్ సిడిపిఓ ఎల్లమ్మ సిబ్బందికి సూచించారు. సోమవారం ఆమె కూడేరు మండల పరిధిలోని కరుట్లపల్లి లో ఉన్న అంగన్వాడి కేంద్రాలు-1,2 లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పిల్లల హాజరుకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. పిల్లలకు ఏర్పాటు చేసిన భోజన నాణ్యతను , అంగన్వాడి కేంద్రంలో, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను పరిశీలించారు. మెనూ ప్రకారం పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని ఏర్పాటు చేయాలని సిబ్బందికి ఆమె సూచించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ అరుణ అంగన్వాడి కార్యకర్తలు రామాంజనమ్మ, అక్కమ్మ పాల్గొన్నారు.

## ప్రజా ప్రయోజనాలను కాలరాస్తున్న ఆర్టీసీ యాజమాన్యం...
### నీలం సంజీవరెడ్డి సర్కిల్ సాక్షిగా నిలువెత్తు నిర్లక్ష్యం.....



గార్లదిన్నె **(కదిలించే వార్త) జనవరి 06:** గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో నిత్యం ప్రజారమణకు ఉపయోగపడవలసినటువంటి ఆర్టీసీ బస్టాండ్ షల్టర్ కొందరు స్వార్ధపరులు అవసరాల కోసం టీ స్టాల్ గా మారింది. ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణమని పెద్ద పెద్ద అక్షరాలతో బస్సు షెల్టర్ పై రాసి ఉన్నప్పటికీ దానిని టీ స్టాల్కు బాడుగకు ఇచ్చినట్టు తెలుస్తోంది. దీనిపై గతంలో పలు పత్రికలలో మీడియా కథనాలు వెలువడినప్పటికీ ఆర్టీసీ ఉన్నత అధికారులలో ఎటువంటి చలనం లేకపోవడం ఆర్టీసీ యాజమాన్యం నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. కొందరు ప్రజాప్రతినిధులు మరియు పత్రిక విలేకరులు ఆర్టీసీ డిపో మేనేజర్ ను ఈ విషయంపై సంప్రదించగా ఆయన నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్టు పలువురు ప్రజాప్రతినిధులు తెలియజేస్తున్నారు. గ్రామంలో ప్రతినిత్యం కళాశాలకు వెళ్లే విద్యార్థులు వయోవృద్ధులు మరియు ప్రయాణికులు బస్ షెల్టర్ లేక సంజీవరెడ్డి సర్కిల్లో నిల్చుని అనేక ఇబ్బందులు పాలవుతున్నారు. పలుమార్లు చిన్నచిన్న ప్రమాదాలు జరిగిన దాఖలాలు కూడా లేకపోలేదు. ప్రజల కోసం ఉపయోగపడవలసిన బస్సు షెల్టర్ ను వారి ఆర్థిక ప్రయోజనాల కోసం వినియోగించుకుంటూ ప్రయాణికులను ఎండ కడుతున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినటువంటి ఆర్టీసీ అధికారుల వైఖరి పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణాన్ని ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించే విధంగా బస్సు షెల్టర్ను ఏర్పాటు చేసి ప్రజలకు అందివ్వాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## వృద్ధులకు అన్నదానం



లింగాల **(కదిలించే వార్త) జనవరి 06:** టిడిపి నాయకుడు దేవిరెడ్డి సంజీవ్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా , ఇప్పట్ల గ్రామ సమీపంలోని లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని టిడిపి నాయకులు నిర్వహించారు. లింగాల గ్రామ సమీపంలో ఉన్న దీన బంధు ఆశ్రమంలో మానసిక వికలాంగులకు అల్పాహారం ఏర్పాటుచేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు దేవి రెడ్డి సంజీవరెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ ప్రజాసేవ చేసేందుకు భగవంతుడు ఆశీర్వదించాలని వారు కోరారు.

## ప్రోటోకాల్ పాటించని అధికారులు
### జాబ్ మేళా ప్రభుత్వముదా... లేక పార్టీదా
### ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి
### మున్సిపాలిటీ చైర్మన్



పులివెందుల **(కదిలించే వార్త) జనవరి 06:** ప్రభుత్వం ఆధ్వర్యం లో జరుగుతున్న జాబ్ మేళా నో లేక తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యం లో జరుగుతున్న జాబ్ మేళా నా అనే ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాలి అని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మండిపడ్డారు. ఈ సందర్భంగా సోమవారం విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గానికి సంబంధించిన ప్రజా ప్రతినిధులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి , ఎంపి వైయస్ అవినాష్ రెడ్డి ఫోటోలు లేకుండా టీడీపీ నాయకుల ఫోటోలతో జాబ్ మేళ ఎలా నిర్వహించారు అని ఆయన ప్రశ్నించారు. అవార్డుకు సంబంధించి కౌన్సిలర్ కు గాని, మున్సిపల్ ప్రథమ పౌరుడు అయినాఛైర్మన్ గాని ఆహ్వానించకపోవడం దేనికి నిదర్శనం అన్నారు. ప్రజాస్వామ్య పాలన లో ఉన్నామా లేక నియంతృత్వ పాలన లో ఉన్నామా అర్థం కావడం లేదన్నారు.గతం లో ప్రతి ప్రారంభోత్సవ శిలా ఫలకాలు పైన ప్రోటోకాల్ కచ్చితంగా పాటించమని సాక్షాత్ ఎంపి అవినాష్ రెడ్డి అధికారులకు చెప్పేవారు అన్నారు. కనీసం ప్రోటోకాల్ పాటించని , నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే అధికారులపై ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తాం అన్నారు. వారు పట్టించుకోకపోతే కోర్టు లకు వెళ్లి తేల్చుకుంటాం అని ఆయన అన్నారు. ఇలాంటి అధికారులు ఉన్నంతవరకు ప్రోటోకాల్ అనే పదానికి అర్థం లేకుండా పోతుందన్నారు.

## శ్రీ సత్య సాయి జిల్లా
## డిడి నిర్మల జ్యోతిని సస్పెండ్ చేయాలి.
### -గ్రీవెన్సలో కలెక్టర్ కు వినతిపత్రం,పి ఎస్ యు.



పుట్టపర్తి, **(కదిలించే వార్త) జనవరి 06:** బీసీ వెల్ఫేర్ డిడి నిర్మల జ్యోతి పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్,కి పి ఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు.శ్రీ సత్య సాయి జిల్లా బీసీ వెల్ఫేర్ డిడి నిర్మలా జ్యోతి వైశాఖ శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిగా పనిచేయుచున్న శ్రీమతి నిర్మల జ్యోతి, అవినీతికి హద్దు అదుపులేకపోతున్నది. సత్యసాయి పరిధిలోని వార్డన్లను బెదిరించి లక్షల రుపాయలు దండుకున్నారు. ఏ బి సి డబ్ల్యూ ఓ, ఏర్పాటుచేసుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరించుచున్నారు. ఒక్కోక్క హెచ్ డబ్ల్యు ఓ, వర్కర్ బదిలి, డిప్యుటేషన్, ఇన్- చార్జులకు రూ.50000/- నుండి రూ.1,50,000/- వరకు వసూలు చేసియున్నారని ఆరోపణలు వున్నాయి.తనకు సహకరించవారిని తన కోటరీ తో దాడిచేయించి భయభ్రాంతులకు గురిచేస్తారని తెలిపారు.వార్డన్లనుడి .30,000, నుంచి 50,000/- ల వరకు వసూలు చేశారని . ఇలా ఇప్పటికె దాదాపుగా 50 మెమోల వరకు ఇచ్చి అనుకూలంగా ఉన్న హిందూపురం ఏ బి సి డబ్ల్యూ సుబ్బారాయుడు పెద్ద తప్పుచేసిన కూడా చిన్న మెమో కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు.ఇతరులను మాత్రం చాలా ఇబ్బందులు పెడుతారని తెలిసిందని వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.రమేష్ అనే ఒక పొరుగు సేవల వర్కర్ ద్వారా వార్డన్లకు ఫోనులు చెయించి అతను పోను నుండి ఆమె డబ్బులు డిమాండ్ చేసి తీచుకుంటున్నారని ప్రచారం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ శాఖ పరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయవలసిందిగా కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు చేపడతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో, పి ఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు కేశవ, నందకిషోర్, భరత్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## పాండిచ్చేరి ముఖ్యమంత్రి
## ఎన్ రంగస్వామిని కలసిన,మంత్రి సవితమ్మ.





పెనుకొండ **(కదిలించే వార్త) జనవరి 06:** మోపిదేవి మండల కేంద్రంలో ఉన్న ఓ ప్రైవేటు హెటల్ లో పాండిచ్చేరి ముఖ్యమంత్రి, రంగస్వామిని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తో కలిసి మంత్రి సవిత సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏపీ గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ విద్యార్థులకు అధునాతన సాంకేతిక విద్య అందించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్న, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి,ఎస్ సవిత.



అమరావతి,**(కదిలించే వార్త) జనవరి 06:** బీసీ హాస్టల్ విద్యార్థులకు అధునాతన సాంకేతిక విద్య అందించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్న, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి,ఎస్ సవిత తెలిపారు.కృష్ణా జిల్లా మోపిదేవి బీసీ బాలురు హాస్టల్ లో ఎస్సార్, శంకన్ రిసోర్స్ సెంటర్ ను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తో కలిసి ప్రారంభించిన మంత్రి సవిత. అనంతరం ఎం జె పి, రెసిడెన్షియల్ స్కూల్లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిరు.కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా బీసీ రెసిడెన్షియల్ స్కూళ్ల విద్యార్థులకు డిజిటల్ విద్య అందిస్తున్నామన్నరు మోపిదేవి ఎంజేపీ,రెసిడెన్షియల్ స్కూల్ మైదానంలో జరుగుతున్న ఎంజేపీ,బాలుర, బాలికల రెసిడెన్షియల్ స్కూళ్ల జోనల్ - 2 స్పోర్ట్స్ మీట్ పరిశీలించిరు.షటిల్ బ్యాడ్మింటన్ డబుల్స్ లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ట్రోఫీలు ప్రదానం చేసిన,మంత్రి సవిత.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఎంజేపీ స్కూళ్ల కార్యదర్శి కృష్ణ మోహన్, డైరెక్టర్ మల్లికార్జున, ఏపీ గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులు చదువులో మరింతగా రాణించాలి..
## చేనేత ప్రముఖుడు సందా రాఘవ.

ధర్మవరంబీ **(కదిలించే వార్త) జనవరి 06:** విద్యార్థులందరూ కూడా చదువులో అకృత దీక్షతో మరింతగా రాణిస్తే భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందని చేనేత ప్రముఖుడు , తెలుగుదేశం పార్టీ నాయకుడు సందా రాఘవ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ఆదిత్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విశ్వం ఎద్యుకేషన్ సొల్యూషన్ ఆధ్వర్యంలో పలు పాఠశాల విద్యార్థులకు అబాకస్, వేదిక్ మాథ్స్, జోనల్ సాయి పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన వారికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సందా రాఘవ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలను అందజేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ జోనల్ స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను త్వరలోనే జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య పాఠశాల చైర్మన్ కొండన్న, కరెస్పాండెంట్ జనార్ధన్, జోనల్ మేనేజర్ శివాంజనేయులు, విశ్వం తో పాటు టీం సభ్యులు పాల్గొన్నారు.

## శింగనమల ఎస్సీ బాలికల హాస్టల్ పునబీప్రారంభించండి
### బండారు కుళ్ళాయప్ప ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



సింగనమల **(కదిలించే వార్త) జనవరి 06:** మండల కేంద్రంలో అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో జరిగిన గ్రీవెన్స్ లో ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల హాస్టల్ ప్రారంభించాలని కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.బండారు కుళ్లాయప్ప కలెక్టర్ తో మాట్లడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఎస్సీ బాలికల హాస్టల్ మూతపడిందని,దీనివల్ల చదువుకోవడానికి గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రానికి వచ్చే బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బాలిక విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని తొందర్లోనే బాలికల హాస్టల్ ను ప్రారంభించి పేద విద్యార్థుల చదువుకు సహకరించాలని కోరారు. అందుకు కలెక్టర్ గారు స్పందిస్తూ బాలికల హాస్టల్ ప్రారంభించడానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాస్కర్,రామాంజనేయులు, గంగన్న ,రాజశేఖర్, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

## కువైట్ ప్రభాస్ సాంద్ర రెడ్డి
## అసోసియేషన్ నిర్వహించిన సంక్రాంతి సంబరాలు..



కడప **(కదిలించే వార్త) జనవరి 06:** కువైట్ చరిత్ర లో నే కని విని ఎరుగని రీతిలో ప్రవాసాంధ్ర రెడ్డిస్ అసోసియేషన్ నిర్వహించిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమానికి మొట్టమొదటిసారి వేలాది మంది తరలి రావడం ఓ అద్భుతం అని అధ్యక్షులు నాయిని నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న చంద్రగిరి నియోజకవర్గ వైస్సార్సీపీ మాజీ శాసన సభ్యులు, వైస్సాసీపీ ప్రధాన కార్యదర్శి మరియు అనుబంధ విభాగాల ఇన్చార్జ్ డా. చెవిరెడ్డి భాస్కరరెడ్డి హాజరై మాట్లాడుతూ కువైట్ దేశంలో ఉన్న జనావాస ప్రాంతం నుండి దాదాపు 100 కిలోమీటర్లకు పైగా దూరం మొన్న ఎడారి ప్రాంతంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఇన్ని వేలమంది హాజరవ్వడం, ఇలా పరాయి దేశంలో మన తెలుగువారితో కలిసి ముందుగానే సంక్రాంతి పండుగ జరుపుకోవడం తనకి ఎంతో సంతోషకరంగా ఉందని ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని చేపట్టినందుకు, తనను ఆహ్వానించినందుకుగాను ప్రవాసాంధ్ర రెడ్డీస్ అసోసియేషన్ కువైట్ అధ్యక్షులు నాయిని మహేశ్వర్ రెడ్డి కి, గౌరవ అధ్యక్షులు ఉమ్మడి వెంకటసుబ్బారెడ్డి కి బోర్డు సభ్యులందరికీ డా.చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కువైట్ వై.ఎస్.ఆర్.సి.పి కన్వీనర్ మమ్మడి బాలిరెడ్డి, సిద్దవాటం జడ్పిటిసి రమణా రెడ్డి లతో పాటు కొమ్మిరెడ్డి సురేందర్ రెడ్డి, మన్నూరు చంద్రశేఖర్ రెడ్డి, దరిశా రవి కిరణ్ కుమార్ రెడ్డి, పల్లి సుబ్బరామిరెడ్డి పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

## జిల్లా విద్యాశాఖ అధికారిపై చర్యలకు జాప్యమేందుకు
### ఏఐఎస్బి, ఆర్ ఎస్ యు, పిఎస్యు..




కడప **(కదిలించే వార్త) జనవరి 06:** ఉపాధ్యాయుల వేధింపులతో పాటు కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న కడప జిల్లా విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకునేందుకు అధికారులు ఎందుకు జంకుతున్నారని అఖిల భారత విద్యార్థి బ్లాక్ ( ఏఐఎస్బి ), రేవల్యూషనరి విద్యార్థి సంఘం ( ఆర్ ఎస్ యు ), ప్రోగ్రాసివ్ స్టూడెంట్ యూనియన్ ( పి ఎస్ యు ) నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం ఏ.ఐ.ఎస్.బి, ఆర్.ఎస్.యూ, పి.ఎస్.యూ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారిపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానిక ఎన్.జీ.ఓ కాలనీ లోని ఆర్.జే.డి కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లా విద్యాశాఖ అధికారిగా మీనాక్షి గారు బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి వివాదాస్పద్ధంగా వ్యవహరిస్తూ ఉపాధ్యాయులను ఇష్టం వచ్చినట్లు అసభ్య పదాజాలంతో దూషిస్తూ, సస్పెండ్ చెద్దనని బెదిరిస్తూ మనసికంగా వేదిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురించేస్తుందని వారు అన్నారు. ఎస్.ఎస్.ఏ లో అసిస్టెంట్ స్టాటికల్ ఆఫీసర్ గా పనిచేస్తున్న ఇలియాస్ ఖాన్ గారిని డి.ఈ.ఓ గారు తిట్టడంతోనే చనిపోయాడు అనే ఆరోపణలపై అధికారులు ఎందుకు విచారణ జరపడంలేదని వారు ప్రశ్నించారు. జిల్లాలో అనుమతులు లేకున్నా ప్రయివేట్ విద్యాసంస్థలు 2025-26 విద్యాసంవత్సరానికి అడ్మిషన్స్ ప్రారంభించారని వాటిపై జిల్లా విద్యాశాఖ అధికారి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. జిల్లాలో కార్పొరేట్ ప్రయివేట్ విద్యాసంస్థలు టెక్నో, ఈ టెక్నో, ఓలంపియాడ్, కాన్సెప్ట్ వంటి పేర్లతో వెల రూపాయలు వసూలు చేస్తున్నా, సెలవుదినాలలో తరగతులు నిర్వహిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి ఎలాంటి చర్యలు తీసుకోకుండా వాటికి కొమ్ము కాస్తున్నారని వారు ఆరోపించారు. జిల్లా విద్యాశాఖ అధికారిపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు, లేనిపాక్షములో ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి, ఆర్.ఎస్.యూ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు..

## ఐదవ డివిజన్ అశోక్ నగర్ లో
## అదనం మున్సిపల్ కమిషనర్ పర్యటించారు..



కడప **(కదిలించే వార్త) జనవరి 06:** కడప నగరం 5వ డివిజన్ అశోక్ నగర్ లో కడప నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రాకేశ్ చంద్ర పర్యటించి డివిజన్లో ఉన్నటువంటి పలు సమస్యలపై పరిశీలన చేయడమైనదని టిడిపి నాయకులు బోనం శిలాస్ తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదవ డివిజన్లో అధ్వానంగా తయారైన రోడ్లు అయితేనేమి ఎక్కడికక్కడ మురుగు కాలువలను శుభ్రం చేయకుండా వదిలేసి అక్రమంగా నిర్మించుకున్న కట్టడాలు,స్మశానం దగ్గర ఉన్న కాలువలో పూడిక తీయకుండా వదిలేసిన వాటిని అన్నింటినీ పరిశీలించి తక్షణమే సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చి అశోక్ నగర్ అభివృద్ధి కొరకు తప్పకుండా అన్ని పనులలో సహాయ సహకారాలు అందిస్తామని తెలియపరిచారు. ముఖ్యంగా రెండవ సచివాలయం దగ్గర ఉన్న ఉప్పు నీటి ట్యాంకు దగ్గర రోడ్డులో అడ్డదిడ్డంగా ఉన్నటువంటి నిర్మాణాన్ని తొలగించి ఆ ఉప్పు నీటి ట్యాంకు నుండి వచ్చే వాటర్ దుర్వినియోగం కాకుండా ఉండేందుకు టాప్ ఏర్పాటు చేసి అక్కడ ఉన్న రోడ్డు గుంతలను తక్షణమే తాత్కాలిక మరమ్మత్తులు చేయాలని సంబంధిత అధికారులకు చేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్ నగర్ 183వ బూత్ ఇంచార్జ్ బోనం అబ్రహం, ములయన్ సెల్వకుమార్ , మజారి శివ ,మందపల్లి సుబ్బారావు ,షేక్ ఇర్షాద్ తదితర టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వై.వి.యులో టీఎన్ఎస్ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ..



కడప **(కదిలించే వార్త) జనవరి 06:** తెలుగునాడు విద్యార్థి సమాఖ్య (టిఎన్ఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ రూపొందించిన 2025 ఏడాదికి సంబంధించిన క్యాలెండర్ ను సోమవారం యోగివేమన విశ్వవిద్యాలయంలో వైస్ ఛాన్సర్ ఆచార్య కే. కృష్ణారెడ్డి, రిజిస్టర్ పి.పద్మ, వై.వి.యు టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పట్ల వారికి అండగా ఉంటూ పనిచేస్తున్న టిఎన్ఎస్ఎఫ్ నాయకులను అభినందించారు. జిల్లాలో ఉన్న విద్యార్థి విద్యార్థినీలకు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్, నాయకులు భరత్ సింహా, అమృత్, ఉదయ్, బిల్లా నవీన్, ఫరీద్, ఆసిఫ్, సురేంద్ర, సింహాద్రి, అర్జున్, లిఖిత్, నవీన్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## చెస్ పోటీలలో జిల్లాస్థాయిలో
## మొదటి బహుమతి సాధించిన రంజిత్..



కడప **(కదిలించే వార్త) జనవరి 06:** కడప జిల్లా స్థాయిలో ఓ ప్రముఖ పత్రిక వారు నిర్వహించిన చెస్ పోటీలో కడప పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న హెచ్ ఆర్ సి విద్యార్థి జి రంజిత్ జిల్లాస్థాయిలో మొదటి బహుమతి సాధించడం పట్ల ప్రిన్సిపల్ నూర్జహాన్ ,హిస్టరీ అధ్యాపకులు శ్రీరాములరెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు హబీబుల్లా, శివహరిప్రసాద్ రెడ్డి, ఎన్ ఎస్ ఎస్ అధికారి రాజారావు, దక్షిణామూర్తి,వెంకట్రామిరెడ్డి,సుధాకర్ రెడ్డి, చంద్రమౌళి, అమృతరాజు,యోగీశ్వర్ రెడ్డి అదితరులు పాల్గొన్నారు..

# మండల సర్వేయర్లు బాధ్యతగా పనిచేయండి

అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.

జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



పుట్టపర్తి, **(కదిలించే వార్త) జనవరి 06:** అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి, పి జి ఆర్ ఎస్, రెవిన్యూ సదస్సులు, వివిధ కోర్టు కేసులు, కేంద్ర, రాష్ట్ర, ఎస్సీ, ఎస్టీ, కమిషన్ నుంచి వచ్చిన వినతులు, పలు రెవెన్యూ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓ లను, ఎమ్మార్వోలను ఆదేశించారు, ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ. జాతీయ ఎస్టీ కమిషన్ నుంచి, ఎస్సీ కమిషన్ నుంచి , అలాగే రాష్ట్ర, ఎస్సీ కమిషన్ నుంచి, ఎస్టి కమిషన్ నుంచి వచ్చిన వినితులను సమగ్రంగా క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు పరిశీలించి వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు, వీటిలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. భారత ప్రభుత్వం జారీ చేసిన షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల (దౌర్జన్యాల నిరోధక) (సవరణ) రూల్స్, 2016 వెలుగులో, సవరించిన నిబంధనలను రాష్ట్రంలో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందనీ, ఆమేరకు త్వరితగతిన పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని అధికారులు ఆదేశించారు పి జి ఆర్ ఎస్ కార్యక్రమం ద్వారాఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. భూ సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు, మండల సర్వేయర్లు బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ సారథి, ల్యాండ్ సర్వే సహాయ సంచాలకులు సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు దేవప్రసాద్ మృతిపై రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ దిగ్భ్రాంతి



అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 06:** అనంతపురం జిల్లా తొలి తరం మీడియా జర్నలిస్టు, జర్నలిజానికి జీవితాన్ని అంకితం చేసిన దేవప్రసాద్ మరణం తీరని లోటు అని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. దేవప్రసాద్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సమాజం నికార్సైన జర్నలిస్టును కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పలు మీడియా సంస్థల్లో 30 ఏళ్ళు జర్నలిస్టుగా ఆయన పని చేశారని తెలిపారు. ఆయన మరణం జర్నలిస్టు లోకానికి తీరని లోటు అని... ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్నీ ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.

# ఉపాధి హామీ కింద కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

– : వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.



అనంతపురం, **(కదిలించే వార్త) జనవరి 06:** జిల్లాలో ఉపాధి హామీ కింద కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద డ్వామా పిడి, ఎంపిడిఓలు, ఎపిడిలు, ఎపిఎంలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులపై నిత్యం అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. వారం వారం వారికి కేటాయిస్తున్న లక్ష్యాలను ఆ వారంలోపే పూర్తి చేసేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది చొరవ చూపాలన్నారు. మెటీరియల్ కాంపోనెంటు 200 కోట్ల రూపాయలకు పెంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతివారం జరిగే సమీక్షల్లో, ముఖ్యాంశాలపై జిల్లా కలెక్టర్ కు టాకింగ్ పాయింట్స్ అందించాలని, అదేవిధంగా సంబంధిత పనులపై ఇతర జిల్లాలో పురోగతి ఎలా ఉందో కూడా శాఖాధికారులు తెలపాలన్నారు.జిల్లాలో విడపనకల్లు,బికెఎస్, కూడేరు, రాప్తాడు తదితర మండలాలు ఉపాధి హామీ పనుల పురోగతిలో వెనుకబడి ఉన్నాయన్నారు.ఆ మండలాలు వచ్చే వారంలోపు పురోగతి లోకి వచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చూసినప్పుడు సిసి రోడ్లు,ఫారంపాండ్స్,రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ లలో ప్రథమ స్థానంలో కొనసాగుతున్నామని, కమ్యూనిటీ సోక్ పిట్స్ లో తృతీయ స్థానంలో ఉన్నామన్నారు. మిగిలిన పనుల్లో సైతం ప్రథమ స్థానానికి వచ్చేలా జిల్లా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, లక్ష్యాన్ని సాధించే దిశగా క్షేత్ర అధికారులకు దిశా నిర్దేశం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పిడి సలీం భాష, హౌసింగ్ పిడి శైలజ, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, ఆయా శాఖల అధికారులు, తదితరులుపాల్గొన్నారు.

# వివిధ శాఖల సెక్రటరీలతో రాష్ట్ర ఆర్థిక మంత్రి, పయ్యావుల కేశవ్ సమావేశం.



అనంతపురం, **(కదిలించే వార్త) జనవరి 06:** రాష్ట్ర సచివాలయంలో సోమవారం వివిధ శాఖల సెక్రటరీలతో నిధుల, ఇతర అంశాలపై రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, పయ్యావుల కేశవ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల సెక్రటరీలు పాల్గొన్నారు.

# శింగనమల క్రాస్ వద్ద ప్రజా రవాణా ఆగేలా చర్యలు



అనంతపురం, **(కదిలించే వార్త) జనవరి 06:** ఎన్.హెచ్ 544డి జాతీయ రహదారి విస్తరణలో భాగంగా శింగనమల క్రాస్ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేసే విషయమై సోమవారం స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. తదితరులు శింగనమల క్రాస్ ను పరిశీలించారు. ఇందులోభాగంగా ఎన్.హెచ్ 544డి జాతీయ రహదారి పనులు ఎలా చేపడుతున్నారు, సమస్య ఏమిటి తదితర వివరాలను అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శింగనమల క్రాస్ వద్ద ప్రజా రవాణా ఆగేలా చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని ఆదేశించారు. ఎన్.హెచ్ 544డి జాతీయ రహదారిలో శింగనమల క్రాస్ వద్ద కేవలం ప్రజా రవాణా (ఓన్లీ ఫర్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్) కోసం అనే బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఇక్కడ బస్టాప్ ఏర్పాటు విషయమై ఉన్న అవకాశాలను ఉన్నతాధికారులతో మాట్లాడడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ శింగనమల క్రాస్ వద్ద ఎన్.హెచ్ 544డి జాతీయ రహదారిని పిల్లలు, పెద్దలు దాటాలంటే ఇబ్బందులు పడతారన్నారు. ఇక్కడ బస్టాప్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, ఆర్డీఓ కేశవనాయుడు, ఎన్.హెచ్.ఏ.ఐ పిడి తరుణ్ కుమార్, పలువురు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా లో , రాష్ట్రం లో హెచ్ఎంపివి కేసులు లేవు

వైరస్ పట్ల ఆందోళన చెందాల్సిన అవసరమేమీ లేదు.

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి



అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 06:** చైనాలో గుర్తించిన మరో కొత్త వైరస్ హెచ్ఎంపివి (హ్యూమన్ మెటా న్యూమో వైరస్) కి సంబంధించిన కేసులు జిల్లాలోను ,రాష్ట్రంలో ఎక్కడా లేవని జిల్లా వైద్య మరియు ఆరోగ్యాధికారి డాక్టర్ ఈ బి దేవి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ వైరస్ కారణంగా ప్రజలెవరూ భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. న్యూమో విరిలే కుటుంబానికి చెందిన ఈ వైరస్ కరోనా వైరస్ తరహాలోనే ఒకరి నుండి మరొకరికి సంక్రమిస్తుందని ఆమె తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, వ్యాధి నిరోధకశక్తి తక్కువగా వున్న వారిపై ఈ వైరస్ ప్రభావం ఎక్కువగా వుంటుందన్నారు. వైరస్ సోకిన వారి దగ్గు, తుమ్ముల వల్ల వెలువడే తుంపర్ల ద్వారా, వారితో సన్నిహితంగా మెలగటం, కరచాలనం, స్పర్శ వంటి చర్యల ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తుందని ఆమె వివరించారు. పాత్రలపై వైరస్ ఉన్నట్లయితే, తాకిన తరువాత అదే చేతితో నోరు, ముక్కు, కళ్లను తాకటం ద్వారా మన శరీరంలోకి ఈ వైరస్ వ్యాపిస్తుందని నిపుణులు నిర్ధారించినట్లు ఆమె పేర్కొన్నారు. వైరస్ సోకిన తరువాత వ్యాధి లక్షణాలు 3 నుండి 10 రోజులలోగా బయటపడతాయన్నారు. హెచ్ఎంపివి సోకిన వారికి సాధారణ జలుబు (ఫ్లూ) లాంటి లక్షణాలు వుంటాయన్నారు. దగ్గు, ముక్కు దిబ్బెడ, ముక్కు కారడం, గొంతు నొప్పి, శ్వాస సంబంధిత సమస్యలు కూడా కన్పిస్తాయని ఆమె తెలిపారు. కొన్నిసార్లు న్యూమోనియా, బ్రాంకైటిస్ (ఆస్తమా) వంటి శ్వాసకోశ సమస్యలకు కూడా ఇది దారి తీస్తుందన్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ వ్యాధి నిరోధకశక్తి తక్కువగా వున్న వారిలో ఈ వైరస్ తీవ్ర అనారోగ్యాన్ని కలిగిస్తుందన్నారు. వైరస్ వ్యాప్తిని నిరోధించడానికి కోవిడ్ సమయంలో పాటించిన తరహాలోనే జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు. 20 సెకన్లపాటు సబ్బు నీటితో తరచూ చేతులను శుభ్రంగా కడుక్కోవడం, దగ్గినపుడు, తుమ్మినపుడు, నోటిని, ముక్కుని చేతిరుమాలుతో అడ్డు పెట్టుకోవాలన్నారు. రద్దీగా వుండే ప్రదేశాలకు దూరంగా వుండటం, వాడిన వస్తువులను ఇతరులతో పంచుకోకుండా వుండటం వంటి చర్యలతో పాటు తగినంత పౌష్టికాహారం, మంచినీరు తీసుకోవాలని, తగినంత నిద్ర పోవాలని సూచించారు. వైరస్ లక్షణాలు కన్పించిన వారు క్వారంటైన్ లో వుండటం మంచిదని ఆమె తెలిపారు. వైరస్ సోకిన వ్యక్తులు లేదా లక్షణాలు కన్పిస్తున్న వ్యక్తులు ఇతరులతో కరచాలనం చేయరాదని, ఉపయోగించిన టవల్స్, రుమాళ్ల వంటి వాటిని మళ్లీ వాడరాదని, చేతులతో తరచు కళ్లు, ముక్కు, నోటిని తాకరాదని, బహిరంగ ప్రదేశాలలో ఉమ్మివేరయాదని సూచించారు. అదే విధంగా వైరస్ లక్షణాలున్న వ్యక్తులకు సమీపంగా ఇతరులు వుండకూడదన్నారు. వైరస్ సోకినట్లు అనుమానం వున్న వారు వైద్యుల సలహా మేరకు మందులు వాడాలని, ఎటువంటి సొంత వైద్య చేసుకోకూడదని ఆమె సూచించారు. ఇప్పటి వరకూ హెచ్ఎంపివికి నిర్దిష్టమైన యాంటీ వైరల్ చికిత్స అనేది లేదన్నారు. వ్యాక్సిన్లు కూడా అభివృద్ధి చేయలేదన్నారు. ఆరోగ్య సంరక్షణ కోసం నొప్పి నివారణ మందులు, ఆక్సిజన్ తెరపీ వంటివి ఇవ్వటం జరుగుతోందన్నారు. వైరస్ తీవ్రతకు ఎక్కువగా గురయ్యే చిన్న పిల్లలు, వృద్ధులకు ప్రభుత్వ ఆస్పత్రులలో తగిన చికిత్స అందిస్తారని ఆమె తెలిపారు. ప్రస్తుతం వైరస్ వ్యాప్తి తక్కువ స్థాయిలోనే వుందని,ఇప్పటి వరకు ఏపీలో ఎక్కడా కేసులు నమోదు కాలేదని ఆమె స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉంటూ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి అవసరమైన నిర్ణయాలు తీసుకుంటున్నాయని డాక్టర్ ఏ బి దేవి వివరించారు.

# పకడ్బందీగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం

అర్జీలన్నీ నాణ్యతగా ఎప్పటికప్పుడు గడువులోపు పరిష్కరించాలి

రాబోయే రోజులలో ఎక్కువ సమస్యలున్న మండల కేంద్రాలలో కూడా పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.

శింగనమలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించి స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.



అనంతపురం,**(కదిలించే వార్త) జనవరి 06:** శింగనమల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఎ.మాలోల, డిప్యూటీ కలెక్టర్ శిరీష, ఆర్డీఓ కేశవనాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 510 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహిస్తున్నామని, పిజిఆర్ఎస్ ను జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గ కేంద్రాలలో కూడా నిర్వహించడం జరుగుతోందన్నారు. రాబోయే రోజులలో ఎక్కువ సమస్యలున్న మండల కేంద్రాలలో కూడా పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొని మధ్యాహ్నం ఆ నియోజకవర్గ కేంద్రంలో ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న కార్యక్రమాలు, పథకాల గురించి జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరిస్తున్న అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతివారం సమీక్ష నిర్వహిస్తూ జిల్లాలకు ర్యాంకింగ్స్ ఇస్తున్నారన్నారు. అనంతపురం జిల్లా రెండు మూడు అంశాలలో తప్ప మిగిలిన అన్ని అంశాలలో రాష్ట్రస్థాయిలో మూడు నుంచి ఆరవ స్థానంలో ఉండడం సంతోషకరమన్నారు. శింగనమల నియోజకవర్గంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా అర్జీలను అందజేసేందుకు వచ్చే అర్జీదారులతో అధికారులు మాట్లాడే తీరు బాగుండాలని, వారితో చక్కగా మాట్లాడి సమస్య తెలుసుకుని వాటిని పరిష్కరించాలన్నారు. అర్జీలలో ఒకే ఫోన్ నెంబర్ తో ఎక్కువ అర్జీలు మళ్లీ వస్తున్నాయని గుర్తించడం జరిగిందని, అర్జీలను బాగా లోతుగా పరిశీలన చేయాలని, వాటికి నాణ్యమైన పరిష్కారం చూపించాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు ఎవరైనా తప్పు చేస్తే, ఫిర్యాదులు వస్తే వారిపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని, పారదర్శకమైన పరిపాలనలో మనం ఉన్నామని, అధికారులంతా పరిపూర్ణంగా పనిచేయాలన్నారు. భూ సమస్యల పరిష్కారానికోసం రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతోందని, రెవెన్యూ సదస్సులలో పరిష్కారం చేసిన అర్జీలను మళ్లీ పరిశీలిస్తున్నామని, వాటిని నాణ్యతగా పరిష్కరించాలన్నారు. సర్వే సెటిల్మెంట్ శాఖ పరిధిలో గ్రామ, మండల సర్వేయర్లు సక్రమంగా పనిచేయాలని, వారు సక్రమంగా పనిచేస్తే సరిహద్దు సమస్యలు ఉండవన్నారు. గ్రామాలలో శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని, క్షేత్రస్థాయి అధికారులు కష్టపడి పని చేయాలని డిపిఓని ఆదేశించారు. పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్, హౌసింగ్ సమస్యలకు పరిష్కారం చూపించాలని, పల్లె పండుగ కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. పట్టాదారు పాసు పుస్తకాలు కావాలని రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ సేవను సకాలంలో పరిష్కరించాలన్నారు. అర్జీలన్నీ ఎప్పటికప్పుడు గడువులోపు పరిష్కరించాలని, అర్జీలు విత్ ఇన్ ఎస్-ఎల్ఎ లోపు పరిష్కరించాలన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబ సభ్యులను ఆర్థిక సహాయం అందించడంతో పాటు మానవతా దృక్పథంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించాలని వారిని అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. అధికారులంతా అర్జీదారులతో బాధ్యతగా మాట్లాడాలని, నిజాయతీ కలిగిన అర్జీలకు నాణ్యత కలిగిన పరిష్కారం చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, జడ్పి సిఈఓ ఆర్. రామచంద్ర రెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, హౌసింగ్ పిడి శైలజ, డ్వామా పిడి సలీమ్ భాష, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, ఐసిడిఎస్ పిడి వనజ అక్కమ్మ, డిటిసి వీర్రాజు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిపిఓ నాగరాజునాయుడు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి, సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, సర్వే ఏడి రూప్ల నాయక్, ఏపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, డిసిఓ అరుణకుమారి, జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్, ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, డీఈవో ప్రసాద్ బాబు, హెచ్.ఎల్.సి. ఎస్ఈ రాజశేఖర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మాణిక్యరావు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారిని కళ్యాణి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, తహసీల్దార్ లు పుణ్యవతి, బ్రహ్మయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి పై అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదు

పత్రికలు, మీడియా అంటే టిడిపి నాయకులకు చాలా గౌరవం ఉంది

కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం ఎమ్మెల్యే పై విషం చిమ్ముతున్నారు

సీనియర్ పాత్రికేయుడు అక్బర్ వాహనం ధ్వంసం ని ఖండించిన తెలుగుదేశం నాయకులు




అనంతపురం, **(కదిలించే వార్త) జనవరి 06:** అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై చేస్తున్న అసత్య ప్రచారాలు ఆపాలని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, తెలుగు యువత నాయకుడు లక్ష్మీ నరసింహ, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహన్ కుమార్, మాజీ ఎంపీపీ ఇస్మాయిల్ తో పాటు ఇతర నాయకులు సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ తమకు పత్రికలు, మీడియా అన్న చాలా గౌరవం ఉందని వార్తలు రాసే వార్తలపై కూడా తమకు గౌరవం ఉంటుందని స్పష్టం చేశారు. అయితే గత కొన్ని రోజులుగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై కొన్ని దుష్టశక్తులు విష ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో కొందరు పత్రికా, మీడియా ప్రతినిధులు భాగస్వామ్యం కావడం తమకు బాధ కలిగించిందని అన్నారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గెలిచిన నాటి నుంచి ప్రజా సంక్షేమం కోసమే పని చేస్తున్నారని ఆయనకు ఎలాంటి లాభా పేక్ష లేకుండా స్వార్థ ప్రయోజనాలు లేకుండా.. ప్రజల కోసమే పని చేస్తున్నారని అన్నారు. అయితే కొంతమంది దుష్టశక్తులు ఎమ్మెల్యే దగ్గుపాటి పై అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో సీనియర్ పాత్రికేయుడు అక్బర్ ద్విచక్ర వాహనాన్ని ధ్వంసం చేసిన సంఘటనను తెలుగుదేశం నాయకులు తీవ్రంగా ఖండించారు. ఇందులో అర్బన్ నియోజకవర్గ అధికార పార్టీ నాయకుల ప్రమేయం ఉందని అక్బర్ చెప్పడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇందులో కచ్చితంగా ఎవరి పాత్ర ఉన్నా.. తగిన చర్యలు తీసుకోవాలని ఇందుకు తమ మద్దతు కూడా ఉంటుందని స్పష్టం చేశారు. ఓ పత్రికలో గత కొన్ని రోజులుగా అర్బన్ నియోజకవర్గ ఎమ్మెల్యే పై అసత్య ప్రచారాలు వస్తున్నాయని అయినా తాము ఎప్పుడూ స్పందించలేదన్నారు. నిజం ఏంటన్నది ప్రజలకు తెలుసునని.. అందుకే తాము స్పందించలేదన్నారు. కానీ అధికార పార్టీపై నిందలు మోపడం సరైనది కాదని... ఇందులో ఎవరి పాత్ర ఉన్నా చర్యలుతీసుకోవచ్చని తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. మరోసారి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి గురించి అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# ఎక్సైజ్ స్టేషన్లో పట్టుబడిన వాహనాల బహిరంగ వేలం వేయబడును

కనేకల్ **(కదిలించే వార్త) జనవరి 06:** కనేకల్ మండలంలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ నందు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ అనంతపురం వారి ఆదేశాల మేరకు ప్రో అండ్ ఎక్సైజ్ సూపర్డెంట్ వారి ఆధ్వర్యంలో వివిధ కేసులలో పట్టిబడినటువంటి వాహనాలను బహిరంగ వేలము వేయబడును. కావున ఆసక్తి గలవారు 10/10/2025 తేదీ నాడు ఉదయం 9 గంటలకు కనేకల్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్స్టేషన్ నందు ?2000 డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవలసినదిగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కనేకల్ ఆర్, ఉమాబాయి తెలిపారు.

# జర్నలిస్టు దేవప్రసాద్ మృతికి అనంత సంతాపం



అనంతపురం, **(కదిలించే వార్త) జనవరి 06:** ప్రముఖ జర్నలిస్టు దేవప్రసాద్ మృతికి వైఎస్ఆర్సిపి అనంతపురము జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సంతాపం తెలియజేశారు. సోమవారం రాత్రి అనంతపురం ప్రెస్ క్లబ్ లో ప్రసాద్ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. 30 సంవత్సరాలుగా జర్నలిజంలో ప్రసాద్ తనదైన ముద్ర వేసుకున్నారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. సిటీ కేబుల్ లో తన జర్నలిజం ప్రస్తానాన్ని ప్రారంభించి అనేక మీడియా సంస్థల్లో పనిచేశారని గుర్తు చేసుకున్నారు. జెమినీ టీవీలో పనిచేసిన తర్వాత తన పేరు ముందు జెమిని ప్రసాద్ గా పేరు గడిచారని తెలిపారు. అనారోగ్యంతో ప్రసాద్ మృతి చెందడం బాధాకరమని అన్నారు. అనంతతో పాటు నగర మేయర్ మహమ్మద్ వసీం, వైఎస్ఆర్సిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ నివాళులర్పించారు.

# ఇష్టానుసారంగా ప్రభుత్వ భూములను ఆక్రమించిన భూ బకాసురులు

ఇచ్చిన అర్జీ లపై అధికారుల స్పందన ఏది?

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు



పులివెందుల, **(కదిలించే వార్త) జనవరి 06:** పులివెందులలో ప్రభుత్వ భూ ఆక్రమణలపై అధికారులకు ఇచ్చిన అర్జీలకు అధికారులు స్పందించడం లేదని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం విలేకరులతో మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని ఇండ్ల ప్లాట్లు వేసి అమ్ముకుంటున్నారన్నారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చిన వారిలో స్పందనే లేదన్నారు. పట్టణంలోని రంగనాథ స్వామి దేవస్థానం సమీపంలో సర్వే నంబర్లు 295/1,295/3,295/5,295/8,296, వంక పరంబోగు, రాళ్లగుట్టలు, చుక్కల భూమి, కాలువల పై ప్లాట్లు వేసి ఈ సర్వే నంబర్లలోని భూమిని ఇష్టానుసారంగా అమ్ముకున్నారన్నారు. ఎర్రగుడిపల్లె, వెలమవారిపల్లె ప్రభుత్వ భూమి సర్వే నెంబర్లు 99,101 ,215, 216, 133,139,164, ఈ సర్వే నెంబర్లు కూడా ఆక్రమించుకొని ప్లాట్లు వేసి ఇష్టాచారంగా అమ్ముకున్నారన్నారు. ఈ విషయమై తాసిల్దార్ కు, ఆర్డీవో కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన, అర్జీ ఇచ్చిన పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. ప్రభుత్వ భూములను భూ బకాసురులు ఈ విధంగా అమ్ముకుంటూ పోతూ ఉంటే రెవెన్యూ అధికారులు వారికి వత్తాసు పలుకుతున్నారని ఆయన అన్నారు. తొందర్లో ఈ విషయమై జిల్లా కలెక్టర్ ను కలిసి, తర్వాత రెవెన్యూ మినిస్టర్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ స్థలాలలో ప్రభుత్వ సూచిక బోర్డులు నాటాలని ఆయన కోరారు.

# ఇక ప్రతి ఇల్లూ విద్యుత్కేంద్రమే!

కుప్పంలో ప్రయోగాత్మకంగా 'సూర్యఘర్'

నేడు ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

సౌర విద్యుదుత్పత్తి విప్లవానికి శ్రీకారం

తర్వాత రాష్ట్రమంతటా విస్తరణ

గృహ వినియోగదారులకు ఎంతో మేలు



అమరావతి, : ఇక రాష్ట్రంలో ప్రతి ఇల్లూ సౌర విద్యుత్కేంద్రంగా మారనుంది. సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో సోమవారం ప్రధాన మంత్రి సూర్యఘర్ కార్యక్రమాన్ని ఆయనే లాంఛనంగా ప్రారంభించనున్నారు. ప్రయోగాత్మకంగా కుప్పంలో చేపట్టే పీఎం సూర్యఘర్‌ను రాష్ట్రమంతటికీ విస్తరిస్తారు. కుప్పం నియోజకవర్గంలో విద్యుత్తు కనెక్షన్లు కలిగిన 50వేల గృహాలకు ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. ప్రధాని సూర్యఘర్ కింద గృహాల రూఫ్‌టాపపై సౌర ఫలకాలను ఏర్పాటు చేయడం ద్వారా విద్యుదుత్పత్తి చేసే ప్రక్రియను.. వ్యక్తిగతంలోనూ, సొసైటీ పరంగానూ ఏర్పాటు చేసుకునేందుకు కేంద్ర సంప్రదాయేతర ఇంధన శాఖ అనుమతిస్తోంది. పీఎం సూర్యఘర్‌లో చేరి కిలో వాట్ నుంచి రెండు కిలోవాట్‌ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యంలో కూడిన ప్యానళ్లను ఏర్పాటు చేస్తే.. రూ.18000 దాకా సబ్సిడీని కేంద్రం ఇస్తుంది. 2 నుంచి 3 కిలోవాట్‌ల ప్యానళ్లకైతే రూ.30వేల దాకా సబ్సిడీ వస్తుంది. ఇక, 3 కిలోవాట్లు దాటితే రూ.78వేల సబ్సిడీ వస్తుంది. పీఎం సూర్యఘర్ పథకాన్ని పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంది.

# ఏదుల-డిండి అనుసంధానానికి గ్రీన్‌సిగ్నల్

లైన్ అలైన్‌మెంట్‌కు కేబినెట్ ఆమోదం

రూ.1800కోట్లతో టెండర్లు పిలిచేందుకు సమ్మతి

పర్యావరణ అనుమతులూ వస్తే డిండి లిఫ్ట్‌కు సాఫీగా నీళ్లు




నల్లగొండ): ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3.60 లక్షల ఎకరాలకు సాగునీరందించే డిండి ఎత్తిపోతల పథకం పనులు ఇక వేగవంతంకానున్నాయి. ఈ పథకానికి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అంతర్భాగమైన ఏదుల రిజర్వాయర్‌నుంచి సాగునీటిని అందించే పనులను చేపట్టడానికి ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. శనివారం జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో ఈ మేరకు ఈ పనులు చేపట్టేందుకు రూ.1800కోట్ల అంచనా వ్యయంతో టెండర్లు ఆహ్వానించాలని కేబినెట్‌లో నిర్ణయించారు. ఈ పనులకు టెండర్లు పిలవడంతోపాటు, ప్రాజెక్టుకు అవసరమైన పర్యావరణ అనుమతులకోసం, పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పూర్తిచేసేందుకు సమాంతరంగా కార్యాచరణ అమ లు చేయాలని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ నిర్ణయించింది. ఏదుల రిజర్వాయర్ నుంచి ఉల్పర బ్యారేజీవరకు అవసరమయ్యే లైన్ డిజైన్లకు మంత్రివర్గం శనివారం ఆమోద ముద్రవేసింది. వీటి నిర్మాణాలకు రూ.1800 కోట్ల అంచనాతో టెండర్లు పిలవాలని నీటిపారుదల శాఖ ప్రతిపాదనలను ఆమోదించిం ది. ఈనిర్మాణంలో భాగంగా ఏదుల రిజర్వాయర్ నుంచి 800 మీటర్ల అప్రోచ్ ఛానల్, 2.525 కిలోమీటర్ల ఓపెన్ కెనాల్, తొమ్మిది మీటర్ల డయాతో 16 కిలోమీటర్ల టన్నెల్, మళ్లీ 3.050 కిలోమీటర్ల ఓపెన్ కెనాల్ నిర్మిస్తారు. మొత్తం 21.575 కిలోమీటర్ల తర్వాత ఈ నిర్మాణం దుందుభి నదిలోకి వెళుతుంది. అక్కడి నుంచి 6.325 కిలోమీటర్ల తర్వాత ఉన్న పోతిరెడ్డిపాడు చెక్‌డ్యామ్‌కు 1.5 కిలోమీటర్ల దిగువన ఉల్పర వద్ద బ్యారేజీని నిర్మిస్తారు. అయితే పోతిరెడ్డిపాడు చెక్‌డ్యామ్ స్థానంలో రబ్బర్‌డ్యాం నిర్మిస్తారు. త్వరలోనే డిజైన్లకు తుదిరూపమిచ్చి గ్లోబల్ టెండర్లు ఆహ్వానించనున్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నారు.

## పర్యావరణ అనుమతులొస్తేనే..

ఏదుల-డిండి అనుసంధానానికి, వాటి పనులు చేపట్టేందుకు కేబినెట్ ఆమోదం తెలిపినప్పటికీ ఈ లింక్ ద్వారా ఎలాంటి ఆటంకాల్లేకుండా నీరందాలంటే పాలమూరు-రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాలకు పర్యావరణ అనుమతులు రావాల్సి ఉంది. పర్యావరణ అనమతులొస్తేనే ఏదులకు నార్లాపూర్ నుంచి పూర్తిస్థాయి నీరందుతుందని, తద్వారా ఏదుల నుంచి డిండికి రావాల్సిన 30 టీఎంసీల నీరు సీజన్‌లో చేరుతుందని చెబుతున్నారు. పాలమూరు-రంగారెడ్డి పథకంపై జాతీయగ్రీన్ ట్రిబ్యునల్‌లో పర్యావరణ ఉల్లంఘన కేసు నమోదవడంతో, కేంద్ర పర్యావరణ శాఖ నుంచి అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ కేసు క్లియరెన్స్, కేంద్ర పర్యావరణ అనుమతుల కోసం బాధ్యతలను ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్ అండ్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ (ఈపీటీఆర్ఐ)కి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఇందుకోసం ఆసంస్థకు రూ.87.95లక్షల మొత్తాన్ని కూడా చెల్లించింది. ఈ అనుమతుల కోసం మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంతో చర్చలు జరుపుతోంది. ఈ క్లియరెన్సులు వస్తేనే పనులు ఎలాంటి ఆటంకాల్లేకుండా పూర్తవడంతోపాటు కేటాయింపుల మేరకు నీరు డిండి ఎత్తిపోతలకు చేరనుంది. పాలమూరు-రంగారెడ్డిలో కీలకమైన నార్లాపూర్ వద్ద ఏర్పాటు చేస్తున్న 145మెగావాట్ల సామర్థ్యంగల ఎనిమిది పంపులు పూర్తిస్థాయిలో పనిచేయాల్సి ఉండగా, కేసుల ప్రభావంతో కేవలం రెండింటినే నడుపుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రస్తుతం ఏదుల-డిండి లింక్ పనులు చేపట్టడంతోపాటు, మరోవైపు దిగువన రిజర్వాయర్ల పెండింగ్ పనులు, పెండింగ్ భూసేకరణ పనులు, కాల్వల నిర్మాణ పనులు సమాంతరంగా చేపట్టి పూర్తిచేయాలని, అదే సమయంలో కేంద్ర అనుమతులు సాధించేలా కార్యాచరణ అమలు చేయాలని భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇరిగేషన్ అధికారులకు సూచించారని ఇంజనీర్లు తెలిపారు.

# నిజామాబాద్ పర్యటనకు ఎమ్మెల్సీ కవిత




హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదివారం నిజామాబాద్ పర్యటనకు వెళ్లనున్నారు. ఎస్ఎఫ్ఎస్ సర్కిల్ వద్ద కార్యకర్తలను ఉద్దేశించి ఆమె ప్రసంగిం 9 చనున్నారు. చాలాకాలం తర్వాత నిజామాబాద్‌కు కవిత వస్తున్నారు. కాగా ఢిల్లీ లిక్కర్ కేసులో అరెస్టు అయి, ఆరు నెలలు తిహార్ జైలులో ఉన్న అనంతరం మొదటి సారి జిల్లాకు వస్తున్నారు. డిచ్‌పల్లి వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కవితకు ఘనస్వాగతం పలుకుతారు. బై పాస్ రోడ్డు మీదుగా సుభాష్ నగర్, ఎస్ఎఫ్ఎస్ సర్కిల్ వరకు బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహిస్తారు. అనంతరం ఎస్ఎఫ్ఎస్ సర్కిల్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి కవిత పుష్పాంజలి ఘటిస్తారు. అక్కడే ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. కాగా అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓ మాట గెలిచిన తర్వాత మరో మాట చెప్తూ సీఎం రేవంత్ రెడ్డి (%జవీ =వఝుఅష్త్ర =వ౧౧౨%) రెండు నాలుకల ధోరణి ప్రదర్శిస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రాష్ట్రంలో రైతుల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం (%జశీఅస్త్రతీవం +శీజ%) వేలం వేస్తోందంటూ ఆమె ధ్వజమెత్తారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కవిత విమర్శలు గుప్పించారు. కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలంలోని మైలారం, దుర్కి, నస్రుల్లాబాద్, మిర్జాపూర్, నాచుపల్లి రైతుల భూములు వేలం వేయడాన్ని కవిత ఖండించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో రుణాలు తీసుకున్న రైతులు.. వాటిని చెల్లించకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం వారి భూములు అమ్మేందుకు ప్రయత్నం చేస్తోందంటూ కవిత మండిపడ్డారు. ఈ ప్రయత్నాలను తాను ఖండిస్తున్నట్లు ఎమ్మెల్సీ కవిత చెప్పుకొచ్చారు. రుణాలు మాఫీ చేసి అన్నదాతకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం.. డబ్బులు కట్టాలంటూ అంకోల్ తండా రైతులపై ఒత్తిడి తీసుకురావడం, బలవంతంగా భూముల వేలానికి ప్రయత్నించడం నియంతృత్వ పాలనను తలపిస్తోందని ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అంకోల్ తండా ప్రజలను ఆదుకుంటానని నమ్మించి.. ఇప్పుడు అప్పు చెల్లించాలంటూ వేధించడం న్యాయమేనా అంటూ ఆమె ప్రశ్నించారు. రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తున్న నమ్మక ద్రోహానికి ఇదే నిదర్శనమంటూ ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు నేరాల అడ్డాగా హైదరాబాద్ తయారైందని, 2023తో పోలిస్తే 2024లో 41 శాతం క్రైమ్ రేట్ పెరిగిందని ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. గతేడాది 25,488 కేసులు నమోదైతే ఈ ఏడాది 35,944 కేసులు నమోదయ్యాయని తెలిపింది. నగరంలో దాడులు, హత్యోదంతాలు, ప్రాపర్టీ ఘటనలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేసింది. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు సంబంధించిన 2024-వార్షిక నివేదికను కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారని, ఈ విషయాలన్ని ఆ నివేదికలో ఉన్నట్లు ట్వీట్ చేసింది. బీఆర్ఎస్ హయాంతో పోలిస్తే ప్రస్తుతం నేరాల పెరిగినట్లు స్పష్టంగా తెలుస్తోందని తెలిపింది.

# సీఎం చంద్రబాబు కుప్పంలో పర్యటన




చిత్తూరు జిల్లా: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండు రోజులు (6, 7) పాటు కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలో ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ మణికంఠ రెండు రోజులుగా కుప్పంలోనే ఉంటూ ఆయా కార్యక్రమాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. సోమవారం ఉదయం 11.50 గంటలకు ద్రావిడ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకుంటారు. అక్కడ ప్రజాప్రతినిధులు, అధికారుల స్వాగతం అనంతరం మధ్యాహ్నం12.00 గంటలకు ద్రావిడ యూనివర్సిటీ ఆడిటోరియం చేరుకుని స్వర్ణ కుప్పం విజన్ 2029ను ఆవిష్కరిస్తారు. 2.25 గంటలకు కుప్పం మండలం నడిమూరు గ్రామం చేరుకుని సోలరైజేషన్‌ను ప్రారంభించి లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు సీగలపల్లి గ్రామం చేరుకుని ప్రకృతి వ్యవసాయ రైతులతో ముచ్చటిస్తారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరిస్తారు. ఎన్‌ఓసిఎల్‌తో ఎంవోయూ కుదుర్చుకునే కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. 5.55 గంటలకు ద్రవిడ యూనివర్సిటీ ఆడిటోరియం చేరుకుని పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తారు. అనంతరం రాత్రి 8 గంటలకు కుప్పం ఆర్ అండ్ బి అతిథి గృహం చేరుకుని బస చేస్తారు.

## 7వ తేదీ మంగళవారం సీఎం టూర్ షెడ్యూల్..

మంగళవారం ఉదయం 10. గంటలకు సీఎం చంద్రబాబు కుప్పం ఆర్ అండ్ బీ అతిథి గృహం నుండి బయలుదేరి కుప్పం తెలుగుదేశం పార్టీ ఆఫీస్ చేరుకుని జననాయకుడు సెంటర్ ప్రారంభించి. ప్రజల నుండి వినతులు స్వీకరణ కార్యక్రమం చేపడతారు. మధ్యాహ్నం12.20 గంటలకు కంగుంది గ్రామం చేరుకుని కీర్తిశేషులు శ్యామన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. 1.20 గంటలకు కుప్పంలోని ఎన్‌టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు వెళతారు. తర్వాత మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 5.05 గంటలకు శాంతిపురం మండలం కడపల్లి వద్ద నిర్మిస్తున్న సొంత ఇల్లు నిర్మాణాన్ని పరిశీలిస్తారు. 6.10 గంటలకు ద్రవిడ యూనివర్సిటీ చేరుకుని అకాడమిక్ బిల్డింగ్‌లోని 1 (కెరీర్ రెడీనెస్ సెంటర్) ను ప్రారంభిస్తారు. అనంతరం ద్రవిడ యూనివర్సిటీలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి రాత్రి 7.45 గంటలకు ఆర్అండ్‌బి అతిథి గృహం చేరుకొని రాత్రికి అక్కడే= బస చేస్తారు. 8వ తేదీ (బుధవారం) ఉదయం 8 గంటలకు కుప్పం నుంచి బయలుదేరి విజయవాడకు వెళతారు.

# గనుల శాఖకు 'గండి'

ఆదాయం మింగుతున్న కడప నేతలు

మరో నేత రూ.35 కోట్ల ఎగవేత

20 వేల టన్నుల ఏ గ్రేడ్ బెరైటీస్‌కూ చెల్లింపులు చేయని వైనం

ఎనిమిదేళ్లుగా అధికారుల చోద్యం

కాగ్ ఆదేశించినా చర్యల్లేవు

మొత్తం బకాయిలు రూ.600 కోట్లు

ఒక్క కడప జిల్లా నేతలవే 280 కోట్లు

దృష్టి సారించని కూటమి సర్కారు



రాష్ట్ర ప్రభుత్వానికి వేలకోట్ల రూపాయల ఆదాయం తీసుకొచ్చే ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ) కొందరు వైసీపీ నేతలకు పాడిఆవుగా మారింది. వైసీపీ అధినేత జగన్ అండతో ఎండీసీ నుంచి అందినకాడికి దండుకుంటున్నారు. ఇటు అప్పులు పెట్టడం, అటు బెరైటీస్‌ను తరలించుకుపోవడం.. ఇలా వారికి నచ్చినట్లుగా సంస్థను వాడుకుంటున్నారు. కడప జిల్లాకు చెందిన ఓ వైసీపీ నేత 2008 నుంచి ఎండీసీకి 50 కోట్లు అప్పు చెల్లించని విషయాన్ని 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. కడప జిల్లాకే చెందిన మరో వైసీపీ నేత ఎండీసీని అలాగే వాడుకొని పంగనామాలు పెట్టారు. నాటి గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డికి అత్యంత సన్నిహితుడైన ఈ నేత 35 కోట్ల రూపాయల మేర ఎండీసీకి అప్పు పెట్టారు. 2016 నుంచి నేటి వరకు రూపాయి కూడా చెల్లించలేదు. ఇది చాలదన్నట్లుగా 20 వేల టన్నుల ఏ గ్రేడ్ బెరైటీస్‌ను క్రెడిట్ పాలసీ కింద తీసుకెళ్లారు. దానికి సంబంధించి ఇప్పటి వరకు ఎండీసీకి చెల్లింపులు చేయలేదు. గత ఏడాది మార్చిలో కాగ్ ఈ అంశాన్ని పరిశీలించి ఆ నేతకు రెవెన్యూ రికవరీ(ఆర్ఆర్) నోటీసులు ఇవ్వాలని సిఫారసు చేసింది. అయితే గనుల శాఖ మంత్రి, ఓ అధికారికి సన్నిహితుడు కావడంతో నోటీసులు ఇచ్చేందుకు అధికారులు సాహసించలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చినా ఆ నేత హవానే సాగుతోంది. సదరు వైసీపీ నేతకు చెందిన బెరైటీస్ బెనిఫిసియేషన్ ప్లాంటుకు 2016-22 కాలంలో ఎండీసీ భారీగా ఏ గ్రేడ్ బెరైటీస్‌ను సరఫరా చేసింది. నిబంధనల ప్రకారం భారీగా అప్పు పెట్టిన కంపెనీకి బెరైటీస్‌ను సరఫరా చేయడానికి వీల్లేదు.ఎండీసీతో బెనిఫిసియేషన్ ఒప్పందం ఉన్నా ఈ నియమం వర్తిస్తుంది. 2016 వరకు సమయానుగుణంగా బకాయిలు తీర్చిన ఆ నేత కంపెనీ ఆ తర్వాత చేతులెత్తేసింది. రూ.35 కోట్ల మేర విలువైన బెరైటీస్‌ను ఎండీసీ నుంచి తీసుకుని, ఈ మొత్తం తిరిగి చెల్లించలేదు. ఒక ఏడాది బకాయి ఉంటేనే వడ్డీతో సహా అపరాధ రుసుము వసూలు చేస్తారు. అలాంటిది.. 2016 నుంచి 35 కోట్ల అప్పు, దానికి వడ్డీ, అపరాధ రుసుము కలిపితే చాలా మొత్తం అవుతుంది. అలాగే జగన్ ప్రభుత్వంలో ఎండీసీ నుంచి తరలించుకుపోయిన 25 వేల టన్నుల ఏ గ్రేడ్ బెరైటీస్‌కూ సదరు నేత కంపెనీ బిల్లులు చెల్లించాల్సి ఉంది. బకాయిల వసూళ్లకు నోటీసులు ఇవ్వకుండా తాత్సారం చేసినందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని గత ఏడాది మార్చిలో కాగ్ సిఫారసు చేసింది. అయితే జగన్ ప్రభుత్వ పెద్దల ఒత్తిళ్లతో ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి ఉంది. కొత్త ప్రాజెక్టుల నిర్వహణ కోసం 5 వేల కోట్ల అప్పులు తెచ్చేందుకు ఎండీసీ రంగం సిద్ధం చేస్తోంది. అయితే ఎండీసీకి రావాల్సిన మొండి బకాయిల వసూళ్లపై దృష్టి పెట్టకపోవడం చర్చనీయాంశంగా మారింది. వీటిపై దృష్టిసారిస్తే పాత పద్దుల కింద కనీసం 600 కోట్ల మేర వస్తాయని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఇందులో ఒక్క కడప జిల్లాకు చెందిన వైసీపీ నేతలే ఏపీఎండీసీకి దాదాపు రూ.280 కోట్ల వరకూ బకాయిలు చెల్సించాల్సి ఉంది. బకాయిల వసూళ్లపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అధికార వర్గాలు కోరుతున్నాయి

# ఏపీ, తెలంగాణ కలిసి ప్రపంచంతో పోటీ పడాలి

సమస్యలుంటే చర్చించుకుని పరిష్కరించుకుందాం

ఐటీ, ఫార్మాల్లో అత్యున్నత స్థాయిలో తెలుగువారు

హాలీవుడ్‌తో పోటీ పడుతున్న తెలుగు సినిమా రంగం

గతంలో జాతీయ రాజకీయాల్లో కీలకంగా తెలుగునేతలు

ప్రస్తుతం అటువంటి ప్రభావం చూపలేకపోతున్నాం

సైబరాబాద్‌తో ఐటీని చంద్రబాబు అభివృద్ధి చేస్తే..

దానిని వైఎసఆర్ మరింత ముందుకు తీసుకెళ్లారు

ప్రపంచంలోని తెలుగువారు పెట్టుబడులు పెట్టండి

సింగిల్ విండోలో అనుమతులిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి

ప్రపంచ తెలుగు సమాఖ్య ముగింపు సభలకు హాజరు




హైదరాబాద్ సిటీ, : తెలంగాణ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌కు పోటీ అని చాలామంది అంటుంటారని, కానీ.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కలిసి ప్రపంచ దేశాలతో పోటీపడేలా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆ దిశగా ఆలోచనా విధానంలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ, తెలంగాణ పోటీ పడే కన్నా.. రెండు రాష్ట్రాలు కలిసి అభివృద్ధి పథం వైపు నడిస్తే కచ్చితంగా ప్రపంచంలోనే ఆదర్శవంతమైన రాష్ట్రాలుగా రాణిస్తాయని పేర్కొన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య ఏమైనా సమస్యలున్నా.. చర్చించుకుని పరిష్కరించుకుందామని అన్నారు. దేశాల మధ్య యుద్ధాలు తలెత్తినప్పుడు కూడా చర్చల ద్వారా పరిష్కారమైన సందర్భాలున్నాయని, రాష్ట్రాల మధ్య సమస్యలను పరిష్కరించుకోడానికి ఆ విధంగా ఆలోచన చేయలేమా! అని వ్యాఖ్యానించారు. ఆదివారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరిగిన ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల ముగింపు ఉత్సవానికి సీఎం రేవంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత నార్నే విజయలక్ష్మి సంపాదకత్వంలో వెలువడిన "తెలుగుదనం- తెలుగు ధనం" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రముఖ సినీనటులు జయప్రద, జయసుధ, మురళీమోహన్, సాయికుమార్, నిర్మాత అశ్వినీదత్ తదితరులను సత్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. దివంగత నేత నందమూరి తారకరామారావు చేతులమీదుగా 30 ఏళ్ల కిందట ప్రారంభమైన ఈ సంస్థ 12వ ద్వైవార్షికోత్సవంలో పాల్గొనడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. "ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారి జనాభా 18కోట్ల మంది పైచిలుకు అని ఒక అంచనా. అయినా జాతీయ రాజకీయాలపై తెలుగువాళ్లం ప్రభావం చూపలేకపోతున్నాం"అని రేవంత్ అన్నారు. గతంలో నీలం సంజీవరెడ్డి, పీవీ నర్సింహారావు, ఎన్టీ రామారావు జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించారని, ఆ తర్వాత వెంకటస్వామి, జైపాల్‌రెడ్డి, వెంకయ్యనాయుడు ప్రభావం చూపించారని గుర్తు చేశారు. రెండు, మూడు తరాలకు మధ్య.. చంద్రబాబు, వైఎసఆర్ ప్రభావం చూపించినా.. ప్రస్తుతం జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర సన్నగిల్లిందన్నారు. అయితే ఐటీ, ఫార్మా రంగాల్లో తెలుగువారు ఎందరో అత్యున్నత స్థాయిల్లో రాణిస్తున్నారని తెలిపారు. దేశంలో 35 శాతం ఔషధాలు (బల్క్ డ్రగ్స్) హైదరాబాద్‌లోని తెలుగువారి కంపెనీల నుంచి ఉత్పత్తి అవుతున్నాయని చెప్పడానికి సంతోషిస్తున్నానన్నారు. నాడు ప్రధాని రాజీవ్‌గాంధీ ఈ దేశానికి కంప్యూటర్‌ను పరిచయం చేసి, సాంకేతిక రంగంలో దూసుకెళ్లగలిగేందుకు అవసరమైన పునాదులు నిర్మించారని చెప్పారు. దానిని అప్పటి ఉమ్మడి ఏపీ సీఎం నారా చంద్రబాబు అందిపుచ్చుకుని సైబరాబాద్‌ను ప్రపంచంతోనే పోటీపడే విధంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. తర్వాత వైఎస్ దానిని మరింత ముందుకు తీసుకెళ్లారని వెల్లడించారు. "హైదరాబాద్ నగరాన్ని మహమ్మద్ కులీ కుతుబ్‌షా, సికింద్రాబాద్‌ను ఆంగ్లేయులు, నిజాం నవాబులు, సైబరాబాద్‌ను నారా చంద్రబాబునాయుడు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిర్మిస్తే.. అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆనుకొని 30 వేల ఎకరాల్లో ఫోర్త్ సిటీ పేరుతో ఒక అత్యాధునిక మహానగరాన్ని నిర్మించడానికి తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. అంతర్జాతీయ స్థాయి నగరాలకు దీటుగా దీనిని రూపొందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం" అని రేవంత్ చెప్పారు.

## రాజకీయాల్లోకి వచ్చాకే విలువ తెలిసింది..

చిన్నతనం నుంచి ఉన్నత విద్య వరకు ఆంగ్ల మాధ్యమంలో చదివిన తనకు రాజకీయాల్లోకి వచ్చాకే తెలుగు విలువ తెలిసిందని ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని గుర్తించి.. ఇప్పుడు తన మనుమలకు తెలుగు నేర్పిస్తున్నట్లు తెలిపారు. మలేసియా ప్రతినిధుల నృత్య ప్రదర్శన, పద్యాల ఆలాపన ప్రేక్షకులను ఆకట్టుకుంది. కాగా, వ్యాఖ్యాతగా వ్యవహరించిన నటుడు బాలాదిత్య "తెలంగాణ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్..."అంటూ రేవంత్ సమక్షంలోనే తడబడ్డారు.

## హాలీవుడ్‌తో పోటీ పడుతున్న తెలుగు సినిమా

తెలుగు సినిమా రంగం నేడు దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని, హాలీవుడ్‌తో సైతం పోటీపడుతున్న సందర్భాలు చూస్తున్నామని సీఎం రేవంత్ ప్రశంసించారు. "రాజకీయాలు, ఆర్థిక, సామాజిక, సినీరంగాలలో రాణించడానికి ఏ భాషనైనా నేర్చుకోండి. కానీ, తోటి తెలుగువారితో మన మాతృభాషలోనే మాట్లాడండి. విదేశాల్లోని తెలుగు వారంతా తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకు ఆలోచన చేయాలి. తెలంగాణ రైజింగ్ నినాదంతో రాబోయే 25 ఏళ్లకు తగిన ఒక అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. దేశ విదేశాల్లో వివిధ రంగాల్లో రాణిస్తున్న తెలుగువారంతా తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యం కండి. పెట్టుబడులు పెట్టండి. అందుకు అవసరమైన అనుమతులన్నింటినీ సింగిల్ విండోలో ఇచ్చే బాధ్యత నాది" అని రేవంత్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాలను వీలైనంత వరకు తెలుగులో వెలువరించేందుకు ప్రయత్నిస్తామని ప్రకటించారు. అంతకుముందు ప్రపంచ తెలుగు సమాఖ్య ప్రధాన కార్యదర్శి నార్నే విజయలక్ష్మి మాట్లాడుతూ... ఈ కాలానికి తగినట్టుగా పెద్ద బాలశిక్షను సవరించి, ప్రాథమిక స్థాయి విద్యాబోధనలో భాగం చేయాలని సీఎంను కోరగా.. తప్పకుండా విద్యా కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని రేవంత్ తెలిపారు. ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు నిర్వహించిన ఇందిరాదత్‌ను ప్రశంసించారు.

# గిరిజన, ఆదివాసీలు చైతన్యంకావాలి

కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ

నాగార్జునసాగర్, : గిరిజన, ఆదివాసీలు చైతన్యం కావాలని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ అన్నారు. ఆదివారం నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ హిల్‌కాలనీ విజయ విహార్ అతిథి గృహంలో ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి ఈ నెల 11వ తేదీ వరకు వారం రోజులపాటు నిర్వహించే అఖిల భారత గిరిజన ఆదివాసీల కాంగ్రెస్ ప్రతినిధుల శిక్షణా తరగతులను టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్, ఏఐసీసీ ఆదివాసీ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ కొప్పుల రాజు, ఎంపీలు బలరాం నాయక్, రఘువీర్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో గిరిజన ఆదివాసీల అభివృద్ధి కోసం రాహుల్ గాంధీ ఆశయాల సాధనకు, వారిని చైతన్యపరచడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. సాగర్‌లో వారం రోజులపాటు జరిగే శిక్షణ పొందిన నేతలు రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయిలో గిరిజన ఆదివాసీలకు అవగాహన కల్పించాలన్నారు. గిరిజన, ఆదివాసీలు ఉన్నత విద్యనభ్యసించి ఉన్నత ఉద్యోగాలు పొందాలన్నారు. బౌద్ధమతానికి నిలయంగా ఉన్న సాగర్‌లో ఇలాంటి శిక్షణా తరగతులు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. దేశంలో గిరిజనులు, ఆదివాసీలకోసం కాంగ్రెస్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.

## దేశ సంపద సంపన్నవర్గాలకు.. : మహేషకుమార్ గౌడ్

దేశంలో ఉన్న విలువైన సంపదను కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం సంపన్న వర్గాలకు కట్టబెట్టాలని చూస్తోందని, అలాంటి ప్రయత్నం జరగకుండా వ్యతిరేకించే శక్తి ఒక్క రాహూల్ గాంధీకే ఉందని టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్ అన్నారు. రాష్ట్ర ఏర్పాటులో గిరిజన ఆదివాసీల పాత్ర కీలకమైందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు గిరిజన ఆదివాసీలకోసం అనేక చట్టాలను అమలు చేసిందన్నారు. జల్, జంగిల్, జమీన్ నినాదానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఈ నినాదంతో రాహూల్ గాందీ పాదయాత్ర కూడా చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే పీసా చట్టం వచ్చిందన్నారు. గిరిజన, ఆదివాసీల హక్కులకోసం కాంగ్రెస్ పోరాటం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే రోల్ మోడల్‌గా మారిందన్నారు. ఆదివాసీల హక్కులను బీజేపీ, బీఆర్ఎసలు హరించివేస్తున్నాయన్నారు. మతం పేరుతో ఓట్లు అడుక్కునే పార్టీలు దేశంలో ఉండటం దురదృష్టకరమన్నారు. రాహూల్ గాంధీని ప్రధానిగా చూడాలంటే అందరం కలిసి పనిచేయాలన్నారు. మాజీ మంత్రి, సీనియర్‌నేత కుందూరు జానారెడ్డి అడ్డా సాగర్ అని అన్నారు. ఆయన అనుభవంతోనే రాష్ట్రంలో ముందుకెళ్తున్నామని తెలిపారు. మొదట ఇటీవల మృతి చెందిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళి అర్పించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, ఎమ్మెల్యేలు జైవీర్‌రెడ్డి, బాలునాయక్, లక్ష్మారెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, నాయకులు నాగరాజు, శ్రీను, నరసింహారావు, మునినాయక్, నాగేశ్వర్ నాయక్, శంకర్ నాయక్, హరినాయక్, నాగేందర్‌నాయక్, సర్దార్, పాండు నాయక్ పాల్గొన్నారు

# రంగవల్లుల సందడి

అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన పోటీల్లో ముగ్గులు వేస్తున్న మహిళలు, యువతులు

అనకాపల్లిలో ఉత్సాహంగా 'ఆంధ్రజ్యోతి-'ఏబీఎన్' ముత్యాల ముగ్గుల పోటీలు

ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు, యువతులు

రకరకాల ముగ్గులతో వెల్లివిరిసిన తెలుగు సంప్రదాయం

పట్టణానికి ముందస్తుగానే సంక్రాంతి పండుగ



అనకాపల్లిటౌన్/కొత్తూరు, అనకాపల్లి పట్టణానికి తొమ్మిది రోజులు ముందుగానే సంక్రాంతి పండుగ వచ్చేసింది. 'ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు... గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్‌వారి పర్‌ఫెక్ట్.. ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్)' ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఎన్టీఆర్ మునిసిపల్ స్టేడియంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు రంగవల్లులు, గొబ్బెమ్మలు, రంగురంగుల పూలతో వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. స్థానిక స్పాన్సర్‌గా కొణతాల సుబ్రహ్మణ్యం అప్పలనర్సమ్మ ట్రస్టు వారు వ్యవహరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' నిర్వహించిన ముగ్గుల పోటీలకు పెద్ద సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 58 మంది మహిళలు, యువతులు ముగ్గుల పోటీల్లో పాలుపంచుకున్నారు. సంక్రాంతి పండుగను ప్రతిబింబించేలా, తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా పలు రకాల ముగ్గులు వేశారు. రకరకాల ముగ్గులతో ఎన్టీఆర్ స్టేడియం గ్రామీణ వాతావరణాన్ని తలపించింది. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ముగ్గుల పోటీలు ఒంటి గంటకు ముగిశాయి. అనంతరం న్యాయనిర్ణేతలు ప్రతీ ముగ్గును నిశితంగా పరిశీలించి, నిబంధనల మేరకు ముగ్గురు విజేతలను ఎంపిక చేశారు. అనకాపల్లి గవరపాలెం నీలకంఠరావు వీధికి చెందిన బి.వరలక్ష్మి ప్రథమ బహుమతికి (రూ.6 వేలు), తుమ్మపాలకు చెందిన సిహెచ్.అన్నపూర్ణ ద్వితీయ బహుమతికి (రూ.4 వేలు), కశింకోట అమిరపల్లి వీధికి చెందిన కె.యశ్విత తృతీయ బహుమతికిఇ (రూ.3 వేలు) ఎంపికయ్యారు. ముగింపు కార్యక్రమానికి ఎ.డి. ఇంగ్లీషు మీడియం స్కూలు అధినేత కొణతాల రఘునాథ్, డైరెక్టర్ పీలా అనుష సుబ్రహ్మణ్యం, శ్రీకాంత్ హాజరై విజేతలకు నగదు బహుమతులు, జ్ఞాపికలు అందించారు.

# నైట్ ఫుడ్‌కోర్ట్‌పై చర్యలేవీ?

కూటమి కార్పొరేటర్ల శపథం ఏమైందో?

గతనెల 30 నాటికి తొలగించకపోతే ధర్నా చేస్తామని అల్టిమేటం

అయినప్పటికీ యథావిధిగా కొనసాగుతున్న ఫుడ్‌కోర్ట్

కార్పొరేటర్లతీరుపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు




విశాఖపట్నం నైట్‌ఫుడ్‌కోర్ట్ తొలగింపుపై కూటమి కార్పొరేటర్ల తీరు అనుమానాలకు తావిస్తోంది. జీవీఎంసీ అనుమతి లేకుండా పాతజైలురోడ్డులో కొనసాగుతున్న నైట్ ఫుడ్‌కోర్ట్‌ను గతనెల 30లోగా తొలగించాల్సిందేనని, లేదంటే అక్కడే ధరాన చేస్తామని ప్రెస్‌మీట్ పెట్టి మరీ హెచ్చరించారు. ఈ విషయాన్ని వినతిపత్రంలో పేర్కొంటూ జీవీఎంసీ కమిషనర్ సంపత్‌కుమార్‌కు అందజేసి అల్టిమేటం జారీచేశారు. డెడ్‌లైన్ దాటి వారం గడిచినా నైట్ ఫుడ్‌కోర్ట్‌పై ఎలాంటి చర్యలు కనిపించలేదు. కూటమి కార్పొరేటర్లు అల్టిమేటం జారీచేసినప్పటికీ జీవీఎంసీ అధికారులు నైట్‌ఫుడ్ కోర్ట్ వైపు కన్నెత్తిచూడకపోవడం విశేషం. జీవీఎంసీ అనుమతి లేకుండా 32 దుకాణాలతో ప్రారంభమైన నైట్ ఫుడ్‌కోర్ట్‌లో ప్రస్తుతం 150కిపైగా దుకాణాలున్నాయి. వీటివల్ల జీవీఎంసీకి పైసా ఆదాయం సమకూరడం లేదు. పైగా అక్కడ పారిశుధ్య నిర్వహణ, లైటింగ్ కోసం సిబ్బందిని కేటాయించి, నిధులు వెచ్చిస్తోంది. ఈ నేపథ్యంలో కొంతమంది దళారులు నైట్ ఫుడ్‌కోర్ట్‌ను గుప్పిట్లో పెట్టుకుని జేబులు నింపుకుంటున్నారని కార్పొరేటర్లు ఆరోపించారు. దీనివెనుక వైసీపీ ప్రజాప్రతినిధులున్నారని బహిరంగంగానే విమర్శించారు. ఫుడ్‌కోర్ట్‌ను రద్దుచేయాలని జీవీఎంసీ కౌన్సిల్ సమావేశాల్లో తరచూ డిమాండ్ చేస్తున్నారు. దీనిపై స్పందించిన కౌన్సిల్ ఫుడ్‌కోర్ట్‌ను తొలగించాలని ఏడాది కిందటే తీర్మానం చేసింది. అయినప్పటికీ ఎలాంటి చర్యలు లేవు. దీంతో టీడీపీ, జనసేన కార్పొరేటర్లు ప్రెస్‌మీట్ పెట్టి నైట్ ఫుడ్‌కోర్ట్‌లో జరుగుతున్న అక్రమాలను ఏకరువుపెట్టారు. వైసీపీ నేతల ఒత్తిళ్లకు అధికారులు తలొగ్గుతున్నారని, డిసెంబరు 30లోగా ఫుడ్‌కోర్ట్‌ను తొలగించాలని, లేదంటే ధర్నా చేస్తామని జీవీఎంసీ కమిషనర్‌కు అల్టిమేటం జారీచేశారు. తర్వాత ఏమైందో కూటమి కార్పొరేటర్లంతా మౌనం వహించారు. కాగా వారికి ఏదో ఆఫర్ వచ్చి ఉంటుందని, అందుకే నోరెత్తడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



# వ్యవసాయమార్కెట్ కమిటీ నిధులు గోడపాలు

పొదిలి, : అన్నదాతలకు అవసరమైన, మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో నూతన కార్యాలయం నిర్మిస్తారిన ఆశించిన అవి అడియాసలుగానే మిగిలాయి. రైతులకు సేవలు అందించడం అట్టుంచి మార్కెట్ కమిటీ నిధులు కూడా వృథా చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో రైతులకు సేవలు అందించడంలో మాత్రం సంబంధిత శాఖ అధికారులు విఫలమౌతున్నారు. పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి, తర్లుపాడు మండలాలకు సంబంధించి వ్యవసాయ మార్కెట్ కమిటీని సుమారుగా 50 సంవత్సరాల క్రితం పొదిలిలో ఏర్పాటు చేశారు. దీని ద్వారా కేవలం ప్రభుత్వం నిర్దేశించిన నిధుల వసూలు లక్ష్యాలను అధిగమించడానికే ప్రాధాన్యతను ఇస్తున్నారు. లక్ష్యాలతోపాటు రైతుల అందించాల్సిన సేవల ను గాలికి వదిలేస్తున్నారు. ఏఎంసీల పరిధిలో జోరుగా జీరో వ్యాపారం సాగుతున్నప్పటికీ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తు న్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక మార్కెట్‌కమిటీ నిధులతో రైతులకు అవసరమైన పనులు, పరికరాలు అందించ డంలో నిర్లక్ష్యవైఖరిని ప్రదర్శిస్తున్నారు. ఏడాదికి కోట్లలో ఆదాయం వస్తున్నా ఇప్పటికీ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం అద్దెభవనాల్లోనే కొనసాగుతోంది. ఏఎంసీ నిధులతో లక్షలు వెచ్చించి నిర్మించిన గోడౌన్లు మాత్రం నిరుపయోగంగా ఉన్నాయి. గత వైసీపి ప్రభుత్వ హయాంలో మార్కెట్ కమిటీ నిర్మాణం కోసం తలమళ్ల గ్రామ సమీపంలో ఒంగోలు నంద్యాల ప్రధాన రహదారి పక్కనే సుమారుగా 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించారు. ఈ స్థలంలో కార్యాలయ భవనాలు నిర్మించకుండా కేవలం ప్రహారీగోడ నిర్మించారు. దీని కోసం 60 లక్షలు మార్కెట్ కమిటీ నిధులు కేటాయించారు. అప్పట్లోనే పరిపాలన భవనం నిర్మించకుండా రూ.60లక్షలతో ప్రహారిగోడ నిర్మాణం ఎందుకు చేపట్టారో మిలియన్‌డాలర్ల ప్రశ్నగా మిగిలింది. 2021 ఆగస్టు నెలలో ప్రహారీగోడ నిర్మించి ప్రధాన ద్వారానికి ఇనుపగేటును అమర్చారు. ఆరువాత వైసీపి పాలనలో చివరి మూడేళ్లలో కూడా భవన నిర్మాణాలకు అధికారులు చొరవ చూపలేదు. దీంతో ఆప్రాంతం మొత్తం చిల్లచెట్లతో నిండి చిట్టడివిని తలపిస్తోంది. విలువైన స్థలం కేటాయించినప్పటికి భవననిర్మాణ పనులు చేపట్టకపోవడంతో 60లక్షల నిధులు బూడిదలోపోసిన పన్నీరులా వృథా అయ్యాయి. అంతే కాకుండా ఏర్పాటు చేసిన గేటును ఇటీవల దొంగలు తాళాలు బద్దలుకొట్టి తీసుకపోవడానికి ప్రయత్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు

# మినుము పంటపై తెగుళ్ల దాడి

మత్స్యపురంలో పల్లాకు తెగులు సోకిన మినుము

ఎల్లో మొజాయిక్‌తో పసుపు రంగులోకి ఆకులు

పొగాకు లద్దె పురుగుతో ఎండిపోతున్న పంట

ఆందోళన చెందుతున్న రైతులు

నివారణ చర్యలు సూచిస్తున్న కేవీకే శాస్త్రవేత్త రాజ్‌కుమార్



రావికమతం,: పూత దశలో వున్న మినుము పంటలను పలు రకాల తెగుళ్ల సోకవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పసుపు రంగు మొజాయిక్ తెగులు మందులు పిచికారీ చేసినా తగ్గడం లేదని వాపోతున్నారు. మండలంలో ఖరీఫ్ సీజన్‌లో వరి సాగు చేసిన పొలాల్లో రైతులు.. పంట కోత అనంతరం రబీలో మినుము, పెసర, బొబ్బర వంటి పప్పుదినుసుల పంటలను వేశారు. కొమిర,మత్స్యపురం, చినపాచిల, కేబీపీ అగ్రహారం, బుడ్డిబంద, కవ్వగుంట, గర్నికం, మేడివాడ, మట్టవానిపాలె, గొల్లలపాలెం తదితర గ్రామాల్లో దాదాపు 200 ఎకరాల్లో మినుము వేశారు. ప్రస్తుతం అన్నిచోట్ల మినుము మొక్కలు పూత దశకు చేరుకున్నాయి. అయితే వాతావరణంలో మార్పులతోపాటు భూమిలో కొన్నిరకాల పోషకాలు లోపించడంతో పలు రకాల తెగుళ్ల వ్యాపిస్తున్నాయి. ముఖ్యంగా పల్లాకు తెగులు (ఎల్లో మొజాయిక్), బూడిద రంగు తెగులు, పొగాకు లద్దె పురుగు ఆశించాయి. ఎల్లో మొజాయిక్ తెగులు ఆశించిన పొలాల్లో మినుము ఆకులు గిడసబారి పసుపు రంగులోకి మారితున్నాయి. ఒక మొక్కకు సోకిన తెగులు రోజుల వ్యవధిలోనే పొలం మొత్తం విస్తరిస్తున్నది. మందు పిచికారీ చేసినా ఉపయోగం ఉండడం లేదని రైతులు చెబుతున్నారు. ఇక బూడిద తెగులు ఆశించిన పొలాల్లో మినప మొక్కపై తెల్లటి మచ్చలు ఏర్పడి, ఎండిపోతున్నాయి. ఈ తెగుళ్ల కారణంగా పూత రాలిపోతున్నదని ఆందోళన చెందుతున్నారు. కాగా మినుము పంటను సోకిన తెగుళ్ల నివారణ గురించి కోమళ్లపూడి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రాజ్‌కుమార్‌ను సంప్రదించగా.. విత్తన శుద్ధి చేయకపోవడం వల్ల తెగుళ్లు ఆశిస్తున్నట్టు చెప్పారు. పొగాకు లద్దెపురుగు ఆశించిన, పల్లాకు తెగులు సోకిన మొక్కలను పీకివేసి, దూరంగా తీసుకెళ్లి దహనం చేయాలని సూచించారు. అనంతరం పొగాకు లద్దె పురుగు నివారణకు క్లోరీఫైరిపాస్ లేదా మోనోక్రోటోపాస్ మందును లీటరు నీటికి 1.6 ఎం.ఎల్. చొప్పున కలిపి ఆకులన్నీ తడిసేలా పిచికారీ చేయాలన్నారు. అలాగే ఐదు కిలోల తవుడులో అర కిలో బెల్లం, అర లీటర్ మోనోక్రోటోపాస్ మందు కలిపి చిన్నచిన్న ఉండలుగా చేసి తెగులు ఉన్న ప్రదేశాల్లో వేయాలని, పొగాకు లద్దె పురుగులు వీటిని తిని చనిపోతాయన్నారు. పల్లాకు తెగులు తెల్లదోమ వల్ల వస్తుందని,పొలంలో ముందుగా ఈ మొక్కలు పీకివేసి అనంతరం థయోమిత్‌యేట్ మందు లీటర్ నీటికి రెండు మిల్లీలీటర్ల చొప్పున కలిపి పిచికారీ చేస్తే ప్రయోజనం ఉంటుందన్నారు.

# పందెంకోళ్లకు వైరస్ దాడి...పెంపకదార్లుకు తీవ్రనష్టాలు

## లింగాపురంలో చనిపోయిన నాటుకోడి



కోటవురట్ల, :ప్రతికూల వాతావరణంలో నాటుకోళ్ల,పందెం కోడిపై వైరస్ దాడిచేసింది.కోళ్ల పెంపకందారులు ఆర్థికంగా నష్టంపోతున్నారు. పందెం కోళ్లపై రాణికేట్(కొక్కెరవ్యాధి)ఇతర వైరస్‌ల కారణంగా గ్రామాల్లో ఎంతో శ్ర?ద్ధగా పెంచుకున్న కోడి పుంజులు నిముషాల వ్యవధిలో మృత్యువాత పడుతున్నాయని పెంపకం దారులు లబోదిబోమంటున్నారు. కోటవురట్లమండలంలోని తంగేడు, లింగాపురం, కైలాసపట్నం, టి జగ్గంపేట, పందూరు, సుంకపూర్, కే వెంకటాపురం, తదితర గ్రామాల్లోగత నవంబరు, డిసెంబరులో వాతావరణంలో మార్పులతో కోళ్లకు ఆర్‌డి వైరస్, ఇతర ఇన్స్‌పెక్షన్లుసోకడంతో కోడి పంజులతోపాటు పెట్టలు, పిల్లలుసుమారు 600వరకు కూడా మృత్యువాత పడినట్టు సమాచారం.వాటివిలువ లక్షల్లో ఉంటుందని అంచనావేస్తున్నారు.ఈవ్యాధి గాలిద్వారా ఒకకోడినుంచి మరొక కోడికి సోకుతుంది.తంగేడు గ్రామానికిచెందిన ఓబ్బులు రెడ్డి సతీష్ వ్యవసాయం పనులుచేసుకుంటూ గత పది సంవత్సరాల నుంచి నాటుకోళ్ల, పందెంకోళ్ల పెంచుతున్నారు. ప్రతిఏడాది సంక్రాంతి పండుగకి సుమా రు 20నుంచి 30 కోడి పుంజులను పెంచి విక్రయాలుచేసే ఆర్థికంగా సంపాదించుకునే వారు. అయితే వైరస్‌దాడి వల్ల సుమారు ఈరైతు వద్ద 13పందెం కోళ్ల మత్యువాత పద్దాయి.సుమారు రెండులక్షలు వరకు ఈయనకు నష్టం వాటిల్లెంది. ఏడాది నుంచివ్యక్తిగత శ్రమతోపాటు పెట్టిన పెట్టుబడిపోయిందని లబోదిబోమంటున్నారు. మిగిలిన కోళ్ల పరిస్థితి ఏరోజు ఏలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు.

### వేలరూపాయల కోడి పుంజులు

సంక్రాంతి పండుగ రోజుల్లో కోడిపందేల కోసం ప్రత్యేకంగా పెంచుకునే కోడి పుంజుధర (10నుంచచి30 వేలువరకు వుంటుంది) వీటి పెంపకానికి ప్రత్యేక ఆహర నియమాలతో ఎంతో్రశ్రద్ధగా పెంచుతారు. ప్రత్యేక పోషకాహారం,వ్యాక్సిన్‌లను ఇచ్చిశాస్త్రీయ పద్ధతుల్లో పెంచుతారు.సంక్రాంతి నెలరోజుల ముందే పందె ం పుంజులు చనిపోవడంతో పందెంరాయుళ్లకు కోడిపంజులు కొరత ఉంటుంద ని పేర్కొంటున్నారు.రెండు, మూడేళ్లు ఎంతో శ్రద్ధగా పెంచిన పందెం పుంజుల వైరస్‌తో చనిపోవడంతో పెంపకదారులు తీవ్రనష్టాలు బారినపడ్డారు. సంక్రాంతి కి కోడి పుంజులకు మంచిధరవస్తుందని భావించారు.ఇంతలో కోడిపుంజులు పెట్టలు రోజుల వ్యవధిలో మొత్తం మృత్యువాత పడటంతో పెట్టుబడిరాని పరిస్థితి నెలకొంది.

**2కేయుటి5:పెట్ల నరేష్, అసిస్టెంట్ డైరెక్టర్, పశు వైద్యశాల కోటవురట్ల,**

### నాటుకోడి, పందెంకోళ్లపై వైరస్ దాడి

పందెంకోళ్లు, నాటుకోళ్లు వైరస్ రాణికేట్(కొక్కెరవ్యాధి) ఇతర ఇన్స్‌పెక్షన్‌తో మృత్యువాత పడుతున్నాయి.కోటవురట్లమండలం గ్రామీణప్రాంతాల్లో ఈసమస్య ఎక్కువగా ఉంది. వాతావరణ మార్పులు ముఖ్యం శీతాకాలంకోళ్లలో ఈసమస్య ఏర్పడుతుంది.ఈ సీజన్‌లో ఎక్కువగా వుంది. గాలి, నీరుతోపాటు మనుషులు పశు,పక్షుల ద్వారాకూడా వ్యాప్తిస్తుంది. వ్యాధిలక్షణాలు ఆకుపచ్చనిరెట్టప్రధాన లక్షణం. కాళ్ల రెప్పల పక్షవాతం లేదా మెడ ఒకవైపుకు తిరిగినట్టు ఉండేలక్షణా లు ఈవ్యాధిఅని చెప్పవచ్చు.

# మిగులు.. ఎలా చేస్తే లాభం?

శశాంక్ ఓ ప్రైవేట్ ఉద్యోగి. హైదరాబాద్‌లో పదేండ్ల క్రితం రూ.50 లక్షలతో ఓ ఇల్లు కొన్నాడు. నెలనెలా ఈఎంఐలు చెల్లిస్తూపోతున్నాడు. ప్రస్తుతం ఇంకా చెల్లించాల్సిన ఇంటి అప్పు రూ.30 లక్షలుగా ఉన్నది. కానీ నెలనెలా ఈఎంఐలు భారంగా కనిపిస్తున్నాయి. దీంతో రుణంలో కొంతకొంత చెల్లిస్తూపోతే లాభామేమో? అన్న ఆలోచనలోపడ్డాడు. మరోవైపు ఆ మిగతా సొమ్మును మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడిగా పెడితే ప్రయోజనమేమో? అన్న సందేహాలూ మదిని తొలిచేస్తున్నాయి. అయితే ఒక్క శశాంక్‌దే ఈ పరిస్థితి కాదు. మనలో చాలామందిదీ ఇదే




పరిస్థితి. మిగులు నిల్వలతో గృహ రుణాన్ని తీర్చాలా? లేక ఆ నిధులను ఇతర ప్రత్యామ్నాయ పెట్టుబడి మార్గాల్లోకి మళ్లించాలా? అన్న దైలామా కొట్టుమిట్టాడుతుంటారు. మరి నిపుణులు ఏమంటున్నారు?

**ఇదీ సంగతి..**

పెట్టుబడి అనేది ఎప్పుడూ ఒకే దగ్గర పోగై ఉండిపోకూడదు. ఒకటికి మించిన సాధనాల్లో పెట్టుబడులు పెడితేనే సురక్షితం. రిస్కులనూ తగ్గిస్తుంది. అయితే ఇల్లు అనేది ఓ దీర్ఘకాల మదుపు. నిజానికి సొంతిల్లు కల సాకారమనేది మంచిదే అయినా.. దీర్ఘకాలంపాటు మన కష్టార్జితం దానికే అంకితం చేసుకునేలా ఉంటే మాత్రం కొంత ఆలోచించాల్సిన అంశమని చెప్పవచ్చు. కాబట్టి అనుకోకుండా మన చేతికి పెద్ద మొత్తంలో నగదు వస్తే.. దాంతో ఇంటి రుణాన్ని వీలైనంత మేరకు తీర్చేయడమే తెలివైన పనిగా భావించవచ్చు. దీనివల్ల ముఖ్యంగా వడ్డీ భారం చాలావరకు తగ్గుతుంది. ఎందుకంటే హోం లోన్ వంటి దీర్ఘకాలిక రుణాల్లో అసలు కంటే దానిపై చెల్లించే వడ్డీ మొత్తమే ఎక్కువ. అసలు, వడ్డీ కలిపి అప్పు కొండను తలపిస్తుంటుంది. ఎంతకీ దిగిరాని పరిస్థితిలో పడిపోతాం. కాబట్టి అనూహ్యంగా వచ్చిన మొత్తాలతో ఇంటి అప్పు భారాన్ని తగ్గించుకోవడం ఉత్తమం. పైగా ఫ్లోటింగ్ వడ్డీరేట్లతో గృహ రుణం తీసుకున్నప్పుడు, మధ్యమధ్యలో కొంత మొత్తాలు చెల్లిస్తే జరిమానాలేవీ పడవు.

**నెలనెలా మిగుళ్లతో..**

నెలనెలా కొంత మొత్తాలు మిగులుతూపోతే గృహ రుణం తీర్చేకన్నా.. మ్యూచువల్ ఫండ్స్ వంటి వాటిని పరిశీలించడం లాభదాయకమని చెప్పవచ్చు. స్టాక్స్ లేదా మ్యూచువల్ ఫండ్స్‌లో మిగులు నిల్వలను దీర్ఘకాలిక పెట్టుబడులుగా పెడితే 10-12 శాతం రాబడులను ఆశించవచ్చు. 8-9 శాతం వడ్డీరేట్లతో ఉన్న గృహ రుణం తీర్చడం కంటే ఇదే నయం మరి. అయితే స్టాక్ మార్కెట్లు, దాని ఆధారిత మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు ఒడిదొడుకులకు లోబడి ఉంటాయి. కాబట్టి రిస్క్‌కు సిద్ధపడితేనే మరింత లాభాలను అందుకోవచ్చన్నది మరువద్దు. రిస్క్‌లతో కూడిన పెట్టుబడులకు ఇష్టపడనివారు దూరంగా ఉంటేనే మంచిది. అయితే ఆర్థిక నిపుణుల సలహాతో సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల (సిప్)ను ప్రయత్నించవచ్చు. ఇవికూడా రిస్క్‌తో కూడుకున్నవే అయినా.. మన అవసరాలకు తగ్గట్టుగా ఎక్స్‌పర్ట్స్ సూచనలతో ప్లానింగ్ చేసుకోవచ్చు. నిజానికి దీర్ఘకాలంలో స్టాక్ పెట్టుబడులు మెజారిటీ ఇన్వెస్టర్లకు లాభాల్నే పంచాయని గణాంకాలు చెప్తున్నాయి.

**చివరగా..**

మదుపరులు ఎప్పటికైనా తమ పెట్టుబడులు బహుళ సాధనాల్లోకి మళ్లిస్తేనే మరింత లాభదాయకం. అలాగే చిన్న వయసు నుంచి చేసే పొదుపు.. పెద్ద లాభాల్ని పంచిపెడుతుంది. స్వల్ప, దీర్ఘకాల లక్ష్యాలకు తగ్గట్టుగా పెట్టుబడి సాధనాలను ఎంచుకోవడం తెలివైన నిర్ణయం. నగదు నిల్వలు సరిపడా ఉంటే వాటితోనే ఇల్లు కొనుక్కోవడం లాభమనే చెప్పవచ్చు. అయితే మోయలేనంత భారాన్ని మాత్రం ఎత్తుకోవద్దు.

# పోటీపోటీగా సాగిన ముత్యాల ముగ్గుల పోటీలు

## భారీగా తరలివచ్చిన నారీలోకం

కర్నూలు కల్చరల్, : ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు... గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్‌వారి పర్‌ఫెక్ట్.. ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) ఆధ్వర్యంలో కర్నూలు నగరంలో ముగ్గుల పోటీల నిర్వహించారు. స్థానిక స్పాన్సర్లుగా టీజీవీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, ఆయన తనయుడు, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ సహకారంతో, మాంటిస్సోరి విద్యాసంస్థల డైరెక్టర్ కేఎన్‌వీ రాజశేఖర్ సౌజన్యంతో ఆదివారం ఉదయం నగరంలోని ఎ.క్యాంపు మాంటిస్సోరి హైస్కూల్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు అనూహ్య స్పందన లభించింది. 307 మంది మహిళలు తీర్చిదిద్దిన ముగ్గులన్నీ ఇలను ముద్దాడుతున్న హరివిల్లుగా రూపుదిద్దుకుంది. తెల్లటి ముగ్గులు మధ్య మెరిసే గొబ్బెమ్మలు, వాటికి అలంకరించిన బంతిపూల సోయగాలు, గాలిపటాల రెపరెపలు, పల్లెపడుచుల ఆటలు, హరిదాసులు, గంగిరెద్దుల ఆటగాళ్లు, సంక్రాంతి పొంగళ్లను రంగవల్లుల మధ్యే వీక్షించేలా చేశారు.

### సంప్రదాయంలో ముగ్గులు ఒక భాగం

ముగ్గులు మన సంప్రదాయంలో ఒక భాగమని, సంక్రాంతి పండుగ వేళ ఈ ముగ్గుల పోటీలు నిర్వహించడం మంచి సందర్భం అని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ అన్నారు. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి, ప్రశంసించారు. అనంతరం మాట్లాడుతూ అటు ప్రజా సమస్యలతో పాటు ప్రజల్లో భాగస్వామ్యం అయ్యేలా ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఏటా ముగ్గుల పోటీలు నిర్వహిస్తూ, రాష్ట్రస్థాయిలో మహిళలను ప్రోత్సహించడం ప్రశంసనీమని అన్నారు. పోటీల్లో గెలుపు ఓటముల కన్నా, మహిళలను పోటీల్లో భాగస్వామ్యం అవడం సంతోషదాయకమని అన్నారు.

**- రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్**

**'మహిళలను ప్రోత్సహించడం అభినందనీయం'**

-ఏబీఎన్ ముగ్గుల పోటీలు నిర్వహించి మహిళలను ప్రోత్సహించడం అభినందనీయమని అతిథి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. ఆమె మాట్లాడుతూ మనకు ఎన్నో పండుగులు ఉన్నా సంక్రాంతి పెద్ద పండుగ అని, మూడురోజుల పాటూ జరిగే ఈ వేడుకలో ముగ్గులకు ఒక ప్రత్యేకత ఉంటుందని అన్నారు. ఒక పండుగ వాతావరణంలో మహిళలు పెద్ద సంఖ్యలో ముగ్గుల పోటీల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. డీఆర్వో వెంకటనారాయణమ్మ మాట్లాడుతూ మహిళలు వేసిన ముగ్గులన్నీ ఎంతో బావున్నాయని, అయితే బహుమతులు తమకు రాలేదన్న భావన కన్నా, పోటీల్లో పాల్గొన్నామనే సంతృప్తి ముఖ్యమని అన్నారు. సమాచార శాఖ ఉప సంచాలకులు జయమ్మ మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలను గౌరవించే విధంగా మహిళలకు ఆంధ్రజ్యోతి యాజమాన్యం ముగ్గుల పోటీలు ఏటా నిర్వహించడం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ముగ్గులు వేయడం ఒక కళఅని, అందులో సృజనాత్మకతతో వేయడం మహిళల ప్రత్యేకత అని అన్నారు. ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ బ్రాంచ్ మేనేజర్ ఆకుల లక్ష్మణ్ మాట్లాడుతూ ఏటా నిర్వహిస్తున్న ఈ పోటీలకు మహిళలను నుంచీ గొప్ప ఆదరణ రావడం సంతోషమని, జిల్లా స్థాయిలో విజేతలు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో విశ్రాంత డీఎస్పీ మహబూబ్ బాషా, ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్‌ఛార్జి చల్లా నవీన్‌కుమార్ నాయుడు, బ్యూరో ఇన్‌చార్జి గోరంట్ల కొండప్ప, ఏబీఎన్ ప్రతినిధి సుంకన్న, నంద్యాల స్టాఫ్ రిపోర్టర్ గోపాలకృష్ణ, న్యాయ నిర్ణేతలు డాక్టర్ దండెబోయిన పార్వతీదేవి, టీవీ పద్మలత, సర్దార్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

### కర్నూలులో విజేతలు వీరే...

కర్నూలులో ముగ్గుల పోటీల్లో ప్రథమ నగదు బహుమతి రూ.6 వేలు ఆర్. గౌతమి, ద్వితీయ నగదు బహుమతి రూ.4 వేలు శరణ్య, తృతీయ నగదు బహుమతి రూ.3 వేలు ఎం. రేణుక గెలుపొందారు. వీరికి ముఖ్య అతిథులు టీజీ వెంకటేశ్, గౌరు చరితతోపాటూ ఆహ్వాన అతిథులు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే ఉత్తమంగా నిలిచిన 7గురు తెలుగు మహేశ్వరి, చంద్రకళ, వాణిబాయి,

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710